



# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499


రిపబ్లిక్ డే వేడుకలకు సర్వం సిద్ధం




సంపుటి :14 సంచిక :28 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ :మహేష్ యాదవ్ 26-01-2026 పేజీలు :12 వెల :03/-


## పద్మ అవార్డ్స్ 2026 -అభినందనలు తెలియజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్

**అమరావతి, జనవరి 25:**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పద్మ అవార్డులపై స్పందించారు. ఈమేరకు తమ ఎక్స్ ఖాతాలలో పోస్టులు పెట్టారు. పద్మ అవార్డులకు ఎంపికైన వారికి అభినందనలు తెలియజేశారు.




కేంద్ర ప్రభుత్వం ఈరోజు (ఆదివారం) పద్మ అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఐదుగురికి పద్మ విభూషణ్, 13 మందికి పద్మ భూషణ్, 113 మందికి పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పద్మ అవార్డులపై స్పందించారు. ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. పద్మ అవార్డులకు ఎంపికైన వారికి అభినందనలు తెలియజేశారు. ఆ పోస్టులో.. 'పద్మ అవార్డు గ్రహీతలందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. అంకితభావం, నైపుణ్యం ద్వారా వారు తమ రంగాలలో దేశానికి సేవ చేశారు. యకంగా నిలుస్తాయి' అని పేర్కొన్నారు.






## త్వరలోనే మూడో ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా భారత్ -జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి గణతంత్ర ప్రసంగం

**న్యూఢిల్లీ:** భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర దేశమైన భారతదేశానికి మూలస్తంభమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రేపు(సోమవారం) జనవరి 26 సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలకు ఘనంగా నివాళులర్పించారు రాష్ట్రపతి. దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ హోదా, గతం, వర్తమానం, భవిష్యత్తులో దేశ దిశానిర్దేశాన్ని చాటిచెప్పే అమూల్యమైన సందర్భం ఇదని రాష్ట్రపతి అన్నారు. ప్రపంచంలో పలుచోట్ల అనిశ్చిత పరిస్థితి ఉన్నప్పటికీ భారతదేశం త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని చెప్పారు. సోమవారం నాడు దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోనున్న నేపథ్యంలో రాష్ట్రపతి ఆదివారం నాడు దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.




## ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాల్సిందే

**-కదం తొక్కిన మహిళాలోకం**

**-ఐద్వా సభల వేదికగా పోరాట గర్జన**

**పల్లె వెలుగు**

26రాష్ట్రాల ప్రతినిధులతో భారీ ర్యాలీ. మహాత్మగారొధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పునరుద్ధరించి, విస్తరించాలని సీపీఎం జాతీయ నాయకురాలు, మాజీ ఎంపీ బృందాకారత్ డిమాండ్ చేశారు. మట్టి తట్టలు ఎత్తి వంద రోజుల ఉపాధితో మహిళలంతా కుటుంబాన్ని పోషించుకుంటుంటే.. ఆ ఉపాధినే రద్దు చేసే ప్రయత్నంలో కేంద్రం ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ పథకాన్ని చేజారిపోనివ్వబోమని ప్రతిజ్ఞ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ దగ్గరున్న ఆర్టీసీ కళ్యాణమండపంలో లో ప్రారంభమైన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆమె ప్రసంగించారు.




## సీమలో చెదురుమదురు వర్షాలు

**విశాఖపట్నం, జనవరి 25 పల్లె వెలుగు:**



- శ్రీలంక, తమిళనాడును ఆనుకొని నైరుతి బంగాళాఖాతంలో కొనసాగిన అల్పపీడనద్రోణి
- రాయలసీమ, దక్షిణ కోస్తాలో చెదురుమదురు వర్షాలు
- ఉత్తరకోస్తాలో పలు జిల్లాల్లో ఆదివారం ఉదయం పొగమంచు
- కోస్తా, రాయలసీమల్లోని అనేక ప్రాంతాల్లో చలి
- సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు ఎక్కువ

**పల్లె వెలుగు**

ఆదివారం ఉత్తర కేరళ, అరేబియా సముద్రం పరిసరాల్లో కొనసాగుతోంది. దీని ప్రభావంతో వీస్తున్న తేమగాలుల కారణంగా తమిళనాడు, కర్ణాటక, వీటికి ఆనుకొని ఉన్న కురిశాయి. కురిసింది. కోస్తా, రాయలసీమల్లోని అనేక ప్రాంతాల్లో చలి స్వల్పంగా తగ్గి పగటి పూట ఎండ పెరిగింది. పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి.

## వైసీపీ బాటలో బీఆర్ఎస్

**హైదరాబాద్, జనవరి 25 పల్లె వెలుగు:**

'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' చర్చల్లో పాల్గొనం. పార్టీ కార్యకలాపాలకు ప్రతినిధులను రానివ్వం. బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి భరత్‌కుమార్. టీవీ చర్చలో పిచ్చి నా.. అంటూ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి అసభ్య వ్యాఖ్యలు. గెటవుట్ అన్న ఏబీఎన్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్?. మీడియాను రాజకీయ ప్రత్యర్థులుగా భావిస్తూ.. మీడియా ప్రతినిధులను తమ పార్టీ కార్యాలయాల్లోకి, కార్యకలాపాలకు రానివ్వని వైసీపీ బాటలోనే రాష్ట్రంలోని బీఆర్ఎస్ కూడా పయనిస్తోంది. ఏబీఎన్, ఆంధ్రజ్యోతి ప్రతినిధులను తమ పార్టీ కార్యాలయాలకు, కార్యకలాపాలకు రానివ్వబోమని ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రకటించింది. అధికారంలో ఉన్నప్పుడూ లేనప్పుడూ ఇదే వైఖరిని ప్రదర్శిస్తోంది. ఇప్పుడు తెలంగాణలో బీఆర్ఎస్ కూడా ఆ పార్టీనే అనుసరిస్తోంది. ఇకపై ఏబీఎన్‌లో జరిగే ఎలాంటి చర్చల్లోనూ బీఆర్ఎస్ నాయకులు పాల్గొనరని ప్రకటించింది. తెలంగాణ భవన్‌తోపాటు అన్ని జిల్లా పార్టీ కార్యాలయాల్లో జరిగే సమావేశాలకు 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' చానల్ ప్రతినిధులకు అనుమతి ఉండదని పేర్కొంది. పార్టీ కార్యక్రమాలకు ఆ చానల్ ప్రతినిధులను అనుమతించకూడదని తెలిపింది. ఈ మేరకు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సోమ భరత్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 23న 'ఏబీఎన్- ఆంధ్రజ్యోతి' చానల్‌లో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆ పార్టీ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు పాల్గొన్నారు. చర్చ సందర్భంగా.. ఆయన లైవ్‌లో 'పిచ్చి నా..' అంటూ అసభ్యకరమైన పద ప్రయోగం చేశారు. వెంటనే, దానిని ఉపసంహరించుకోవాలని ఆ సమయంలో, గెటవుట్ ఫ్రం మై డిబేట్ అని వెంకటకృష్ణ వ్యాఖ్యానించారు. అయితే, చర్చకు ఆహ్వానించిన అతిథిని గెటవుట్ అనడం అనుచితమే కావచ్చు. కానీ, ఒక అసభ్య పదాన్ని వాడి.. పదే పదే కోరినా దాన్ని వెనక్కి తీసుకోవడానికి రవీందర్ రావు నిరాకరించిన పరిస్థితుల్లోనే ఇలా జరిగిందని గమనించాలి.

## న్యూజిలాండ్‌తో మూడో టీ20- భారత్ ఘన విజయం

**గువాహటి, పల్లె వెలుగు**

గువాహటి వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20లో టీమిండియా 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. న్యూజిలాండ్ నిర్దేశించిన 154 పరుగుల లక్ష్యాన్ని భారత్.. 2 వికెట్లు కోల్పోయి 10 ఓవర్లలోనే ఛేదించింది. ఈ ఐదు టీ20ల సిరీస్‌ను టీమిండియా 3-0తో ఇంకా రెండు మ్యాచులు ఉండగానే చేజిక్కించుకుంది. అభిషేక్ శర్మ(68బి), సూర్య కుమార్ యాదవ్(57బి) అర్ధ శతకాలతో విధ్వంసం సృష్టించారు. భారత బ్యాటర్ల షాట్లకు కివీస్ బౌలర్ల దగ్గర సమాధానమే లేకపోయింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన కివీస్ జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 153 పరుగులు చేసింది.




## రిపబ్లిక్ డే.. స్వేచ్ఛా పోరాటానికి స్ఫూర్తి

**●గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్**

**అమరావతి, జనవరి 25 పల్లె వెలుగు**

స్వతంత్ర్య స్వేచ్ఛాఫలాలను ఆస్వాదించడానికి దోహదపడిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకునే రోజు గణతంత్ర దినోత్సవమని గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. జాతీయ స్వేచ్ఛా పోరాటానికి స్ఫూర్తినిచ్చిన సత్యం, అహింస, శాంతి వంటి గొప్ప ఆదర్శాలకు పునంకితమయ్యే రోజు ఇదని చెప్పారు. రిపబ్లిక్ డే సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ శుభదినాన మన దేశ మూల స్తంభాలైన... న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావాన్ని సమర్థించడం ద్వారా దేశ నిర్మాణ లక్ష్యానికి మనమంతా కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేద్దామని గవర్నర్ పిలుపునిచ్చారు.



పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
సోమవారం 26-01-2026

# నేడు పీజీఆర్ఎస్ రద్దు

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

**పల్లె వెలుగు నంద్యాల.**



77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఈ నెల 26వ తేదీ సోమవారం నాడు కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని మండల, డివిజన్ మరియు మున్సిపల్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి పండుగ వాతావరణంలో ఘనంగా వేడుకలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కారణంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఈ నెల 26వ తేదీన నిర్వహించబోమని స్పష్టం చేశారు.(కావున అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి అనవసరమైన ప్రయాసలకోర్చి నంద్యాల జిల్లా కేంద్రానికి రావద్దని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# రథసప్తమి వేడుకలలో ఎమ్మెల్యే బుడ్డా



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 25 :**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్నపల్లి గ్రామంలో ఆదివారం నాడు జరిగిన రథసప్తమి వేడుకలలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. హిందూ సాంప్రదాయంలో సూర్యభగవానుడి జన్మదిన సందర్భంగా జరుపుకునే ప్రత్యేక పండుగ. మహా శుద్ధ సప్తమి నాడు వచ్చే ఈ రోజున సూర్యుడు తన ఏడు గుర్రాల రథంపై ఉత్తరాయన దిశగా ప్రయాణాన్ని వేగవంతం చేస్తాడని దీనివల్ల ఆరోగ్యంతో పాటు ఐశ్వర్యం ప్రసాదిస్తాడని నమ్ముతారు. భక్తులు సూర్యనారాయణుడిని పూజించి దానధర్మాలు చేయడం ద్వారా తేజస్సుతో పాటు ఆయురారోగ్యాలు పొందుతారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన రథసప్తమి సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పార్నపల్లి గ్రామంలో పాల్గొని సంజ్ఞ దేవి సమేత శ్రీ సూర్యనారాయణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. జిల్లాలో సూర్య భగవానుడి ఆలయం ఒక్క బండి ఆత్మకూరు మండలంలోని పార్నపల్లి గ్రామంలోని ఉండటం విశేషంగా చెప్పుకోవచ్చు.

# నంద్యాల జిల్లా కలెక్టర్‌కు రాష్ట్రస్థాయి గుర్తింపు

**-జాతీయ ఓటర్ల దినోత్సవంలో ప్రశంసలు నగదు పురస్కారం ప్రదానం.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

విజయవాడలో ఆదివారం నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, సమగ్ర ఎన్నికల నిర్వహణలో జిల్లా ఎన్నికల అధికారిగా విశేష సేవలు అందించినందుకు గాను నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా కి రాష్ట్రస్థాయి గుర్తింపు లభించింది.నంద్యాల జిల్లాలో ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించడంలో కలెక్టర్ చూపిన కృషిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, ఆమె సేవలను ప్రశంసిస్తూ ఈ అవార్డును ప్రదానం చేసింది. ఈ సందర్భంగా నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ కలెక్టర్ కి ప్రశంసాపత్రం, మెమెంటోతో పాటు రూ.20,000 నగదు పురస్కారాన్ని అందజేశారు. ఎన్నికల నిర్వహణలో నవీన విధానాలు, ఓటర్ల భాగస్వామ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలు, ఓటరు అవగాహన చర్యలు సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా నంద్యాల జిల్లా రాష్ట్రస్థాయిలో ఆదర్శంగా నిలిచిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ రాష్ట్రస్థాయి గుర్తింపు నంద్యాల జిల్లా పరిపాలనకు గర్వకారణమని, భవిష్యత్తులో కూడా ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేసే దిశగా కృషి కొనసాగుతుందని కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు.




# 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

**-ఆకర్షణగా నిలువనున్న పోలీస్ కవాతు, వివిధ శకటాల ప్రదర్శన మరియు జాగిలాల అద్భుత విన్యాసాలు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పోలీస్ రిహార్సల్స్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తుతో పాటు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు.**







**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణనలో భాగంగా కొరకు పోలీస్ కవాతును నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ మంజునాథ్ పెరేడ్ కమాండర్ గా వ్యవహరిస్తూ పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించారు.ముందుగా పెరేడ్ కమాండర్ జిల్లా ఎస్పీ కి గౌరవ వందనం సమర్పించి, కవాతు పరిశీలన కొరకు ఆహ్వానించగా, ఎస్పీ పరేడ్ కవాతు పరిశీలన వాహనంలో పర్యటించి కవాతులో ఉన్న బలగాలను పరిశీలించి తిరిగి వేదిక వద్దక చేరుకొనగా, అనంతరం అతిథిగారి ప్రసంగం ముగిసిన అనంతరం ద్వితీయ పరేడ్ కమాండర్ పరేడ్ మార్చింగ్ నిర్వహించినారు.ఆద్యంతం సాగిన ఈ కవాతు రిహార్సల్స్ లో పోలీస్ అధికారులు, ఎం ఆర్ పోలీసులు,సివిల్ పోలీసులు,హోంగార్డ్స్ సిబ్బంది, ఎన్ సి సి విధ్యార్థులు,స్కౌట్ విద్యార్థులు, పోలీస్ బ్యాండ్ వారి ప్రదర్శన కన్నుల పండుగగా ఉందని, ది.26.01.2026 తేది సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలలో నిర్వహించు కవాతు ఇంకా అద్భుతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ కొన్ని సూచనలు తెలియజేశారు.అనంతరం పోలీసు జాగిలాలు "హాని,మార్షల్ " గ్రౌండ్ నందు చేసిన విన్యాసాలు చూపరులను మంత్రముగ్దులను చేసింది.ఈ వేడుకలకు ముఖ్య అతిథిలు, పాఠశాల విద్యార్థులు హాజరవుతున్న నేపథ్యంలో ప్రతిష్టమైన భద్రతా చర్యలు తీసుకొని, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయంగా చేసుకుంటూ,గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఎం ఎస్ పి ఎం.జావళి ఐపీఎస్ ,రిజర్వు ఇన్స్పెక్టర్లు బాబు, మంజునాథ్,సురేష్ బాబు ఆర్ ఎస్ ఐ లు ఉమామహేశ్వర రెడ్డి,మనోహర్ లు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్







**17 సంవత్సరాల లోపు బాల బాలికల చదరంగం పోటీలు.**
**ప్రారంభించిన డాక్టర్ రవి కృష్ణ.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో, నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి పర్యవేక్షణలో ఆదివారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నంద్యాల జిల్లా స్థాయి 17 సంవత్సరాల లోపు బాల బాలికల ఓపెన్ చెస్ టోర్నమెంట్ ప్రారంభమైంది. నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఎన్ ఆర్ జి చెస్ అకాడమీ అధ్యక్షులు, కామినేని పల్లె సర్పంచ్ మేరువ చిన్న నరసింహారెడ్డి చదరంగం బోర్డ్ పై పావులు కదిలించి లాంఛనంగా టోర్నమెంట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ మేధాశక్తిని పదును పెడుతుందన్నారు. విద్యార్థులలో ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర సాయి పోటీలలో నంద్యాల జిల్లా తరపున పాల్గొంటారని అన్నారు.మేరువ చిన్న నరసింహారెడ్డి మాట్లాడుతూ క్రీడల ద్వారా గెలుపు,ఓటములను స్వీకరించే ఆత్మస్థైర్యం పెరుగుతుందని అన్నారు. గెలిచినవారు మళ్లీ గెలవాలని, ఓటమి చెందిన వారు నిరంతర సాధన ద్వారా భవిష్యత్తులో గెలుపు సాధించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి, ప్రముఖ సర్జన్ డాక్టర్ నీలా ప్రసాద్, నరసింహారెడ్డి, నాగేశ్వరరెడ్డి, క్రీడాకారులు వారి శిక్షకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు నిర్ణేతలు ఓటర్లే కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ పి.విశ్వనాథ్







**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

భారత ప్రజాస్వామ్యంలో పౌరుడు తనతో పాటు రాష్ట్ర, దేశ భవిష్యత్తును నిర్ణయించేందుకు రాజ్యాంగం కల్పించిన శక్తివంతమైన ఆయుధం ఓటేనని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జెడ్పీ కార్యాలయం నుంచి రాజ్ విహార్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం కూడలిలో ఉద్యోగులచే ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు బిఎల్వోలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఓటు వెలకట్టలేని ఆయుధమని, ధనికపేద తేడా లేకుండా 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడికి ఈ హక్కును రాజ్యాంగం కల్పించిందని అన్నారు. ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికలు నేతల భవిష్యత్తుతో పాటు రాష్ట్ర, దేశ దశాదిశను మార్చగలవని పేర్కొన్నారు. ఓటు హక్కును పారదర్శకంగా వినియోగిస్తే అనేక ప్రయోజనాలు ఉంటాయని, దుర్వినియోగం చేస్తే నష్టమేనని స్పష్టం చేశారు. ఓటును అమ్ముకుంటే భవిష్యత్తు అంధకారమవుతుందని, ఒత్తిడులకు లొంగకుండా నిజాయితీగా ఓటు వేసినప్పుడే ఓటుకు సార్థకత చేకూరుతుందని ఆర్వో తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఆర్వో, తహసీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ, ఎస్ఈ రమణమూర్తి, ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

సోమవారం 26-01-2026

# పల్లె వెలుగు

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1 RNI-APTEL/2012/46499



# ఓటు హక్కు వినియోగం ప్రతి పౌరుడి బాధ్యత







**జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఓటర్లుగా నమోదు అయిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన బాధ్యత ఉందని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రాము నాయక్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, ఆత్మకూరు ఆర్డీఓ శివనాగజ్యోతి, బనగానపల్లె/డోన్ ఆర్డీఓ నరసింహులు, ఎస్‌డీసీ కొండయ్య, రాంభూపాల్ రెడ్డి, నిత్యానంద రాజు, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్నతో పాటు విద్యార్థులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. టరు గుర్తింపు కార్డు లేని అర్హులైన వారిని గుర్తించి, వారికి తప్పనిసరిగా ఓటరు గుర్తింపు కార్డులు అందజేయాలని ఎన్నికల విభాగ అధికారులకు సూచించారు. ఓటు వేయకుంటే ఏమవుతుందనే నిర్లక్ష్య భావనను విడనాడి, ప్రతి ఓటరు ఓటింగ్‌లో పాల్గొని ఓటింగ్ శాతాన్ని పెంచే దిశగా సహకరించాలన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో నివసించే ఓటర్లు తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనాలన్నారు. యువ ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోవడం జీవితంలో మరపురాని అనుభూతి అని పేర్కొన్నారు. తాను 22 సంవత్సరాల వయస్సులో హైదరాబాద్‌లో సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న సమయంలో ఉపాధ్యాయుల అనుమతితో విశాఖపట్నం గాజువాక నియోజకవర్గంలో కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న అనుభవాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా "చీశ్రీప్తులఅస్త్ర ాఱనివ ఎశీఱఅస్త్ర, × ఎశీవ టశీతీ ాబతీవ" అనే థీమ్‌తో ప్రతిజ్ఞ చేయడం జరిగిందని, ఆ ప్రతిజ్ఞకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు స్వచ్ఛమైన ఓటర్ల జాబితాలే పునాదిలాంటివని భారత ఎన్నికల ప్రధానాధికారి చెప్పిన మాటలను జాయింట్ కలెక్టర్ గుర్తు చేశారు. అదేవిధంగా, ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేసినందుకు జిల్లా తరఫున జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా విజయవాడలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి చేతుల మీదుగా అవార్డు స్వీకరించడం గర్వకారణమని తెలిపారు. అనంతరం వయోవృద్ధ ఓటర్లు, విభిన్న ప్రతిభావంతుల ఓటర్లు, ట్రాన్స్‌జెండర్ ఓటర్లను దుశాలువలు, సర్టిఫికెట్లతో సత్కరించారు. యువ ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులను అందజేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన వ్యక్తిత్వ వికాస, వ్యాస రచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా జిల్లా యంత్రాంగం తరఫున ఈఆర్‌ఓలు జాయింట్ కలెక్టర్‌ను దుశాలువతో సత్కరించారు. ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళిని సమర్థవంతంగా అమలు చేసిన ఈఆర్‌ఓలు, ఎఈఆర్‌ఓలు, బూత్ స్థాయి అధికారులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను జాయింట్ కలెక్టర్ అందజేశారు.

# నంద్యాల పసుపు కోటలో నూతనోత్సాహం: పార్లమెంట్ అధ్యక్షురాలిగా గౌరు చరిత రెడ్డి బాధ్యతల స్వీకారం









**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నంద్యాల రాజకీయ యవనికపై తెలుగుదేశం పార్టీ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అధ్యక్షురాలిగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక చాపిరేవుల - పూసులూరు రోడ్డులోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ ఈ చారిత్రాత్మక ఘట్టానికి వేదికైంది. కేవలం ప్రమాణ స్వీకారమే కాకుండా, పార్టీ జిల్లా కమిటీ సభ్యుల నియామకంతో నంద్యాల టీడీపీలో నూతన జవజీవాలు నిండాయి. మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో అట్టహాసంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర మంత్రులు బి.సి. జనార్ధన్ రెడ్డి, ఎన్.ఎమ్.డి. ఫరూక్ సమక్షంలో గౌరు చరిత రెడ్డి ప్రమాణ వచనం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. పార్టీ కంచుకోట అయిన నంద్యాలలో చరిత రెడ్డి నాయకత్వం పార్టీని మరిన్ని శిఖరాలకు తీసుకెళు ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తరలి వచ్చిన నేతల దండు ఈ కార్యక్రమంలో పార్టీ అగ్రనేతలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు: ప్రముఖులు: ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖరరెడ్డి, గిత్త జయసూర్య, పార్టీ సీనియర్ నేత గౌరు వెంకట రెడ్డి. రాష్ట్ర స్థాయి నేతలు: టీటీడీ బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్, ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ, సీనియర్ నాయకులు మాండ్ర శివానంద రెడ్డి. సమన్వయకర్తలు: క్లస్టర్ ఇన్చార్జి జనార్ధన్ ఆచారి, 37వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘవేంద్ర తదితరులు పాల్గొని నూతన అధ్యక్షురాలికి శుభాకాంక్షలు తెలిపారు. పసుపుమయమైన నంద్యాల పార్లమెంట్ పరిధిలోని అన్ని మండలాల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు వేలాదిగా తరలిరావడంతో ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ పరిసరాలు జనసంద్రమయ్యాయి. కార్యకర్తల కేరింతలు, నినాదాల మధ్య ఈ వేడుక పండుగను తలపించింది. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఈ సందర్భంగా గౌరు చరిత రెడ్డి ఉద్ఘాటించారు.

# ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' స్ఫూర్తిదాయకం: కల్లూరులో ఘనంగా వీక్షించిన బీజేపీ శ్రేణులు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



భారత ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలతో తన మనసులోని మాటను పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని కర్నూలు జిల్లా కల్లూరులో బీజేపీ నాయకులు ండుగలా నిర్వహించారు. ఆదివారం ప్రసారమైన ఈ కార్యక్రమాన్ని కల్లూరు అర్బన్-2 పరిధిలోని 194వ బూత్ వద్ద కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి వీక్షించారు. ప్రజా భాగస్వామ్యమే లక్ష్యం: కల్లూరు అర్బన్ ప్రధాన కార్యదర్శి యు. రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యు. రవి మాట్లాడుతూ.. సామాన్య ప్రజల విజయగాథలను, దేశాభివృద్ధిలో పౌరుల పాత్రను ప్రధాని ఎంతో అద్భుతంగా వివరిస్తున్నారని కొనియాడారు. బూత్ స్థాయి నుండి పార్టీని పటిష్టం చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ముఖ్య విశేషాలు: ప్రధాని మోదీ ప్రసంగాన్ని టీవీలు, రేడియోల ద్వారా ఆసక్తిగా విన్న కార్యకర్తలు. మోదీ పిలుపునిచ్చిన సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటామని బూత్ కమిటీ తీర్మానం. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేసేలా కార్యచరణ. ఈ కార్యక్రమంలో 194వ బూత్ అధ్యక్షులు, కమిటీ సభ్యులు మరియు పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేడు నగరపాలక ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పిజిఆర్‌యస్) రద్దు

**27న డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం**

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి .విశ్వనాథ్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



ప్రతి సోమవారం నగరపాలక సంస్థలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్‌యస్) కార్యక్రమాన్ని, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రద్దు చేస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సమస్యలకు నిరంతర పరిష్కారం అందించాలనే ఉద్దేశంతో, దీనికి ప్రత్యామ్నాయంగా మంగళవారం "డయల్ యువర్ కమిషనర్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మంగళవారం ఉదయం 09:00 గంటల నుండి 10:00 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. కర్నూలు నగర ప్రజలు తమ కాలనీలకు సంబంధించిన తాగునీటి సమస్యలు, వీధి దీపాల మరమ్మతులు, రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్య సమస్యలు తదితర మౌలిక వసతుల సమస్యలను ఫోన్ ద్వారా నేరుగా తెలియజేయవచ్చని సూచించారు. 08518221847 నెంబర్‌కు కాల్ చేసి సమస్యలను తెలుపవచ్చని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# మహానందిలో వైభవంగా రథసప్తమి వేడుకలు



**మహానంది, పల్లె వెలుగు**



ప్రముఖ సేవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో రథసప్తమి వేడుకలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆదివారం వేద పండితుల రవిశంకర అవధాని, శాంతారాంభట్, నాగేశ్వర శర్మల వేద మంత్రాలతో ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి చేత త్రిష పూజ, సూర్య యంత్ర ఆరాధన, మహా సౌర సూర్య నమస్కారాలు, కలశ పూజ, సూర్యఅర్ఘ్యం, రథ ఆవాహనం, సనాతన సంప్రదాయ సూర్య ప్రసాదం సమర్పణ వంటి కార్యక్రమాలను చేయించారు. అనంతరం మండపంలో నుంచి రథాన్ని బయటకు లాగి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సిద్ధం చేసేందుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈవో మాట్లాడుతూ.. ఫిబ్రవరి 12వ తేదీ నుంచి 18వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఈ ఉత్సవాల్లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో మధు, పర్యవేక్షకులు నిలకంఠం రాజు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రజలు పాల్గొనాలి

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



దేశ గౌరవం, రాజ్యాంగ విలువలను ప్రతిబింబించే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించే వేడుకల్లో నగర ప్రజలు పాల్గొనాలని కమిషనర్ పి.విశ్వనాథ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో సోమవారం ఉదయం 7:30 గంటలకు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు హాజరవుతారని తెలిపారు. అలాగే నగరంలోని వివిధ రంగాల ప్రముఖులు, సాధారణ ప్రజలు సైతం వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గణతంత్ర దినోత్సవం దేశ ఐక్యతను, ప్రజాస్వామ్య విలువలను గుర్తు చేసే పవిత్రమైన రోజని కమిషనర్ అన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
సోమవారం 26-01-2026

# నూతన హంగులతో సిపిఆర్ లాడ్జ్ పునఃప్రారంభం



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రంలో ఉన్న సి పి ఆర్ లాడ్జ్ నూతన హంగులతో పునః ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ పాలకమండలి సభ్యులు మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తెలుగు గంగ ప్రాజెక్టు చైర్మన్ సంజీవరెడ్డి, ఎస్వీఆర్ విద్యాసంస్థల అధినేత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బొమ్మల సత్రంలో నూతన హంగులతో సి పి ఆర్ లాడ్జ్ లో ఏసీ గదులు, నాన్ ఏసీ గదులు రూపొందించబడ్డాయని నంద్యాల జిల్లా కు వచ్చే పర్యాటకులకు , సందర్శకులకు అన్ని వసతులతో అనువైన విధంగా సిపిఆర్ లాడ్జ్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఆధికారులకు, పార్టీ నాయకులకు అందరికీ అందుబాటులో అది తక్కువ ధరకే అన్ని వసతులతో కూడిన ఏసీ , నాన్ ఏసీ గదులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రొప్రైటర్ సురేష్ మాట్లాడుతూ ఈ సద్వినియోగాన్ని నంద్యాల చుట్టుపక్కల ప్రజలు, పర్యాటకులు, సందర్శకులు వినియోగించుకోవాలని కోరారు. టిడిపి ప్రధాన కార్యదర్శి జిల్లెల శ్రీరాములు, ఏ పి ఎస్ ఎస్ సి ఎ బోర్డు మెంబర్ మంజీరా సీడ్స్ అధినేత రామ మద్దిలేటి, పారిశ్రామికవేత్తలు రామసుబ్బయ్య, అశోక్ రెడ్డి, నందవరం శ్రీనివాసులు,కోరపోలూరు నాగరాజు,కుసుమాంబ కుమారి , తెల్లాకుల రామకృష్ణ , సిమెంట్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన గౌరు చరితారెడ్డి

**-జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎన్.ఎం.డి.ఫిరోజ్ ని ఘనంగా సత్కరించిన టీడీపీ సీనియర్ నాయకుడు తాటికొండ బుగ్గరాముడు.**



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం చాపిరేవుల గ్రామంలోని ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బి.సి. జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, జయసూర్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులుగా ప్రస్తుతం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్ ఎం డి. ఫిరోజ్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ప్రమాణ స్వీకారం అనంతరం జిల్లా అధ్యక్షురాలని అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి ని ఘనంగా సత్కరించిన 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు మరియు వై.యస్.ఆర్ నగర్,నందమూరి నగర్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ప్రాతకోటలో 'రాయలసీమ హక్కుల సాధన సభ'

**-భూ నిర్వాసితులతో "త్యాగాలకు వెలకడితే..మా త్యాగాలకు లేదా విలువ" పాటను విడుదల చేసిన రాయలసీమ సాగునీటి సాధన సమితి**





**నంద్యాల బ్యూరో జనవరి 25 (పల్లె వెలుగు ):**

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం వేలాది ఎకరాల భూమిని త్యాగం చేసిన రైతులకు నేటికీ న్యాయం జరగలేదు. లక్షలాది మంది నిరాశ్రయులై ఇతర ప్రాంతాలలో వ్యవసాయ కూలీలుగా జీవిస్తున్నారు. భూములు కోల్పోయిన రైతులకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని విస్మరించారు. ముంపు గురై ఇతర ప్రాంతాలలో నిర్మించుకున్న కాలనీలలో రోడ్లు, త్రాగునీరు లాంటి మౌలిక వసతులు పూర్తిగా కల్పించలేదు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం వలన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ఎంతో అభివృద్ధి చెందింది కానీ ఈ ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన ప్రజల జీవితాలు మాత్రం ఇంకా చీకట్లోనే మగ్గుతున్నాయి. ప్రాజెక్టు వలన రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని భావిస్తే సాగునీరు కాదు..కనీసం త్రాగునీటిని కూడా పూర్తి స్థాయిలో ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా పగిడ్యాల మండలంలోని నిర్వాసిత ప్రాతం అయిన ప్రాతకోట గ్రామంలో ఆదివారం " రాయలసీమ హక్కుల సాధన సభను " రాయలసీమ సాగునీటి సాధన సమితి నిర్వహించింది. ఈ సభకు నిర్వాసితులు పెద్ద ఎత్తున పాల్గొని సాగు, త్రాగునీటి సమస్యలను, ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఇంటికి ఉద్యోగ ఇవ్వాలనీ, నిర్వాసితులకు హామీ ఇచ్చిన భూములను అందించాలని, నిర్వాసితులకు విద్య, వైద్య, ఉపాధి, సంక్షమ దిశగా ప్రత్యేక ప్యాకేజి అమలు చేయాలని నిర్వాసితులు డిమాండ్ చేసారు. గ్రామ పెద్ద అంబటి మోక్షేశ్వరరెడ్డి అద్యక్ష్యత వహించిన ఈ సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు కోసం సర్వస్వాన్ని ధారపోసిన నిర్వాసితులకు న్యాయం జరిగేది ఎప్పుడని బొజ్జా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అమరావతిలో రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రత్యేక ప్యాకేజి, స్థానికులకే ఉద్యోగ అవకాశాలతో పాటు అన్ని అవకాశాలు కల్పిస్తోన్న ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేసిన రైతులను విస్మరిస్తోందని విమర్శించారు.పాలకుల దృష్టి అంతా పోలవరం, అమరావతి మీదనే తప్ప అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి కోసం భూములిచ్చిన రైతుల త్యాగాలను వెలకట్టిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అత్యంత కీలకపాత్ర అయిన శ్రీశైలం ప్రాజెక్టు భూ నిర్వాసితుల త్యాగాలు కనిపించడం లేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భూ నిర్వాసితుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని లేని పక్షంలో భూ నిర్వాసితుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని బొజ్జా హెచ్చరించారు. ఈ సంద నిర్వాసితుల కష్టాలను ప్రతిబింబించేలా రూపొందించిన "త్యాగాలకు వెలకడితే.. మా త్యాగాలకు లేదా విలువ" అనే ప్రత్యేక గీతాన్ని నిర్వాసితుల చేతుల మీదుగా ఆడియో పాటను విడుదల చేశారు. ఈ పాటకు చిన్నారులు చేసిన నృత్యం సభికులను కదిలించింది. ఈ సభలో వెంకటరెడ్డి, రైతు నాయకులు నస్రుల్లాఖాన్, నందిరైతు సమాఖ్య అధ్యక్షుడు బెక్కం రామసుబ్బారెడ్డి, నీటి మునక నిర్వాసితులు నారాయణగౌడ్, వెంకటేశ్వర్లు, దివాన్, యాగంటి బసవేశ్వర రైతు సంఘం కన్వీనర్ యం.సి.కొండారెడ్డి, న్యాయవాది అసదుల్లా ప్రజాస్వామ్య పరిరక్షణ హక్కుల వేదిక నాయకులు రామకృష్ణారెడ్డి, రాయలసీమ విద్యావంతుల వేదిక నాయకులు భాస్కర్ రెడ్డి, కర్నూలు జల సాధన సమితి కన్వీనర్ శేషాద్రిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద రోగుల కోసమే ఉచిత వైద్య శిబిరాలు పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ సభ్యుడు పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి







**-పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదల కోసమే కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య శిబిరం**
**-విజయవంతంగా 64వ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెగా వైద్య శిబిరం**





**నంద్యాల బ్యూరో జనవరి 25 (పల్లె వెలుగు)**

పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదల కోసమే కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి అన్నారు. పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆధ్వర్యంలో సంజామల మండలం మంగంపల్లెలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో నిర్వహించిన 63వ మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. కోవెలకుంట్ల తాలూకా సంజామల మండలం మంగపల్లె గ్రామంలో గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందించేందుకే పెద్దరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తన తల్లిదండ్రుల నుండి తనకు వచ్చిన 10 ఎకరాల పొలాన్ని పేదల కోసమే కేటాయించినట్లు చెప్పారు. తన పదకరాల పొలంలో పెద్దిరెడ్డి ట్రస్ట్ తరపున ప్రజా వైద్యశాలను నిర్మించి అక్కడ పేదలకు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. జన్మనిచ్చిన ఊరికి సేవ చేయాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. పేద ప్రజలకు డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డినీ సేవలు అభినందనీయమనీ అన్నారు. ఇందులో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్మించి మెగా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారని అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం రోజున పేదలకు వైద్య శిబిరంతో పాటు ఉచితంగా మందులు అందిస్తూ తనకు జన్మ ఇచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడమేనని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తమ సొంత ఖర్చులతో ఉచితంగా భోజన వసతిని కల్పిస్తూ మంగపల్లె గ్రామంలోని ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని ఆయన చేస్తున్న సేవలే మాకు శ్రీరామరక్ష అన్నారు. 63వ మెగా వైద్య శిబిరంలో 1500 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్, షేక్షావలి రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగరు , మోకాళ్ళ నొప్పులు, కంటివ్యాదులు, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీలకు సంబందించిన వ్యాదులు, చెవి , ముక్కు , గొంతుకు సంబందించిన జబ్బులకు , దంతవ్యాదులు, చర్మవ్యాదులకు వైద్యసేవలు చేసి మందులను ఇస్తున్నామని తెలియజేశారు. కోవెలకుంట్ల సంజామల మండలం పరిసర ప్రాంతం ప్రజలందరూ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

# బీజేపీలో చేరిన నిజామాబాద్ వ్యాపారవేత్త అనిల్ యాదవ్

**నిజామాబాద్, జనవరి 25 (పల్లె వెలుగు)**



అర్బన్ నియోజకవర్గం 37వ డివిజన్లో రాజకీయ చర్చ. కుటుంబ సభ్యులు, అనుచరులతో కలిసి పార్టీలో చేరిక. పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన అర్వింద్ ధర్మపురి. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం 37వ డివిజన్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అనిల్ యాదవ్ భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆయన తన తండ్రి రఘు రాములు యాదవ్‌తో పాటు స్నేహితులు, అనుచరులతో కలిసి పార్టీలో చేరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి అనిల్ యాదవ్‌కు పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ప్రజలతో మమేకమై పనిచేసే వ్యక్తులు పార్టీలోకి రావడం బీజేపీ బలాన్ని మరింత పెంచుతుందని ఆయన పేర్కొన్నారు.

# సాగునీరు వచ్చేనా వరి పంట పండేనా!





రైతులు"వరిగ"వరిసాగు పంట ముమ్మరంగా దమ్ములు, వరినాట్లు

కే,సీలో పుష్కలంగానీళ్లు

దొర్నిపాడు జనవరి 25 పల్లె వెలుగు న్యూస్

వరి పంట సాగుకు నీళ్లు వస్తాయనే ఆశతో రైతులు రబీలో వరి పంట సాగు చేస్తున్నారు, ఖరీఫ్లో సాగుచేసిన వరి పంట దిగుబడి తగ్గడంతో పాటు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు చాలా నష్టపోయారు,రబిలోనైనా ఆనష్టం తీరుతుందనే ఆశతో, వరి,గానే వరి సాగు పట్టం చేస్తున్నారు,సాగు నీరు వస్తుందా రాధఅనేస్పష్టమైన ఆదేశాలు అధికారులు ఇవ్వకపోవడంతో రైతులు ఆలోచన పడుతూ వరి పంట సాగుపై ఆశ చంపుకోలేక సాగు చేస్తున్నారు, దొర్నిపాడు మండలంలో సుమారు 700 ఎకరాల్లో వరి పంట సాగు చేస్తున్నారు, కుందు పరివాహక ప్రాంతం కిస్టిపాడు, దొర్నిపాడు చాకరాజు వేముల,కొండాపురం తదితర గ్రామాల్లో కేసి కాల్వలో పుష్కలంగా నీరును చూసి రైతులు పంట సాగు చేస్తున్నారు, వ్యవసాయ అధికారిని ప్రమీల మాట్లాడుతూ ఆరుతడి పంటలకు మాత్రమే నీళు వస్తాయి, రైతులు ఆ పంటలను మాత్రమే సాగు చేసుకోవాలని రైతులకు సూచించామన్నారు.

# ప్రజా సహకారంతోనే నగరాభివృద్ధి సాధ్యం





-నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఎన్‌హెచ్ 340సి రహదారి విస్తరణకు త్వరితగతిన చర్యలు.

మరో 4 టిడిఆర్ బాండ్ల అందజేత

-త్వరలో మరో 18 టిడిఆర్‌ల జారీ

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

ప్రజల స్వచ్ఛంద సహకారంతోనే నగరాభివృద్ధి సాధ్యమవుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో నగర పరిధిలో ఎన్‌హెచ్ 340సి జాతీయ రహదారి విస్తరణలో భాగంగా స్థలం కోల్పోయిన ముగ్గురు బాధితులకు నాలుగు ట్రాన్స్ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్ (టిడిఆర్) బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దామోదరం సంజీవయ్య కూడలి నుంచి నందికొట్కూరు రోడ్డు వైపునకు నగర పరిధిలో 2.34 కిలోమీటర్ల మేర 100 అడుగుల వెడల్పుతో రహదారి విస్తరణకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో మూడు టిడిఆర్‌లు, తాజాగా నాలుగు టిడిఆర్‌లు జారీ చేశామని తెలిపారు. త్వరలో మరో 18 మందికి టిడిఆర్ బాండ్లు జారీ చేసేందుకు ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. ప్రజల సహకారం వల్లనే రహదారి విస్తరణ పనులు త్వరితగతిన పూర్తవుతాయని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇంస్పెక్టర్లు అభిరామ్, వేమన్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

గణతంత్ర దినోత్సవ బహుమతులు అంటూ లింకులు పంపి సైబర్ మోసాలు చేస్తారు.

గిఫ్ట్ కార్డుల లింకులను ఆశపడి క్లిక్ చేస్తే సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతారు జాగ్రత్త

ఇన్ స్టా గ్రాం, ఫేస్బుక్, వాట్సాప్, టెలిగ్రాం వంటి సోషల్ మీడియాలలో వస్తున్న లింకులకు స్పందించకండి



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, సైబర్ నేరగాళ్లు సామాన్య ప్రజలను మోసగించేందుకు వివిధ రకాల తప్పుడు లింకులు, నకిలీ సందేశాలు, ఫోన్ కాల్స్ ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని , సైబర్ నేరగాళ్లు చేసే మోసాల బారిన పడవద్దని ప్రజలు అప్రమతంగా ఉండాలని కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు. గణతంత్ర దినోత్సవ బహుమతులు, అమర వీరులైన జవాన్లకు విరాళాలు , డొనేషన్స్ , ఫ్లాగ్ పంపిణీ కి డబ్బులు వంటి నకిలీ వెబ్ లింకులు పంపి వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ సమాచారం, ఓటీపీలు సేకరించి మోసాలకు పాల్పడుతుంటారని ఎస్పీ జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు. తెలియని లింకులపై క్లిక్ చేయరాదు. సోషల్ మీడియా లేదా వాట్సాప్ ద్వారా వచ్చే ఆఫర్లను నమ్మరాదు. అధికారిక వెబ్‌సైట్‌లు మరియు ధృవీకరించిన సమాచారాన్నే నమ్మాలి. మీ వ్యక్తిగత సమాచారం పాన్‌కార్డు, ఆధార్ కార్డు, ఓటిపిలు అపరిచిత లింక్ లలో పంచుకోవద్దన్నారు. ఎలాంటి అనుమానాస్పద లింకులు వచ్చినా క్లిక్ చేయకుండా ఉండండి. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే స్థానిక పోలీసులకు లేదా సైబర్ ల్యాబ్ పోలీసులకు ఫిర్యాదు చేయండి. ఫిర్యాదులకు: నేషనల్ సైబర్ హెల్ప్ లైన్: 1930 వెబ్‌సైట్: లో ఫిర్యాదు ను నమోదు చేయాలని కర్నూలు ఎస్పీ తెలిపారు. మీ సమాచారం గోప్యంగా ఉంటుందని బాధితులు భయపడకుండా పోలీసులను సంప్రదించాలని జిల్లా ప్రజలకు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాల ఆపలేరు

ఉద్యమకారులపై పోలీసులు దురుసు ప్రవర్తన.

ఆదోని జిల్లా సాధనకై ప్రాణ త్యాగానికైనా సిద్ధం.

దివ్యాంగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం వెంకటేష్.




ఆదోని (పల్లె వెలుగు):

ఆదోని జిల్లా సాధించే వరకు ఉద్యమం ఆగదు 2 టౌను సిఐ తో దివ్యాంగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం వెంకటేష్ వాకివాదం ఆదోని జిల్లా ప్రజల ఆకాంక్ష జిల్లా కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం తెలియజేసిన కమతం వెంకటేష్ బంద్ సంపూర్ణం డిపో ముందు నిరసన చేసిన జేఏసీ నాయకులు పశ్చిమ ప్రాంత ఐదు ఇంగ్లీష్ వర్గాలను కలిసి ఆదోని జిల్లాగా చేయాలని ఉద్యమం రోజుకు త్రివత బలోపేతం చేస్తామని ఆదోని జిల్లా జేఏసీ పిలుపుతో శనివారం బంద్ విజయవంతం అయింది ఉదయం 4:30 నిమిషములకు జేఏసీ నాయకులకు బిజెపి జనసేన వైఎస్ఆర్ పార్టీ సిపిఐ (ఎం ఎల్) వామపక్ష విద్యార్థి నాయకులు ఆర్టీసీ డిపో వద్దకు చేరుకుని బస్సులను బయటకు రాకుండా అడ్డుకున్నారు అక్కడే బైటాయించారు స్వచ్ఛందంగా ప్రజలు దుకాణాలు ప్రైవేట్ పాఠశాలలు కార్యాలయాలు బ్యాంకులు బంగారు దుకాణాలు మూతపడ్డాయి.

# నేడు మాంసపు విక్రయాలు నిషేధం

కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :



కర్నూలు నగరంలో సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మాంసపు విక్రయాలను పూర్తిగా నిషేధించినట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. హోటళ్లు, రెస్టారెంట్లు, మాంసపు దుకాణాలు, తాత్కాలిక విక్రయ కేంద్రాల్లో మాంసం విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవం దేశ గౌరవానికి సంబంధించిన ముఖ్యమైన రోజు కావడంతో ప్రజలంతా సహకరించాలని, నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కమిషనర్ స్పష్టం చేశారు. కావున సోమవారం ఎలాంటి మాంసపు విక్రయాలు జరగకూడదని స్పష్టం చేశారు.

# ఎన్నికల్లో పౌరుల భాగస్వామ్యమే లక్ష్యం



హోళగుంద పల్లె వెలుగు జనవరి25



జాతీయ ఓటర్ల దినోత్స వం సందర్భంగా ఎన్నికల ప్రక్రియలో పౌరుల భాగస్వామ్యం పెంచడమే లక్ష్యంగా విద్యార్థులకు ఓటు హక్కు పై ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ నాగరాజు అవగాహన కల్పించారు. స్థానిక మండలంలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష సౌజన్యంతో, ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ సూచనలతో అంబేద్కర్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్, మరియు వరలక్ష్మి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ఆధ్వర్యంలో సీజనల్ హాస్టల్ విద్యార్థిని విద్యార్థులకు ఓటు హక్కు పై ఆదివారం ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ నాగరాజు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటామని ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు దాటిన ప్రతి పౌరుడి ముఖ్య బాధ్యత ఓటు హక్కు అని గుర్తు చేశారు. విద్యార్థిని, విద్యార్థులు ఇప్పటినుండి ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉండవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సీజనల్ హాస్టల్ విద్యార్థిని,విద్యార్థులు అభ్యర్థులుగా నిలబడి ఎన్నికలంటే ఎలా ఉంటాయి. ఓటర్లు ఎలా ఉండాలి డెమో ఏర్పాటు చేసి అవగాహన పొందడం ఎంత సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో సీజనల్ హాస్టల్ ఉపాధ్యాయులు సోహెబ్ ,దుర్గయ్య, సిబ్బంది, సుజాత, ఈరమ్మ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లెంకొండ స్వామివారిని దర్శించిన బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ఏ పి ఎల్ ఎల్ సి డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి



బద్వేల్ జనవరి 25 (పల్లె వెలుగు )

గోపవరం మండలం బ్రాహ్మణపల్లి పంచాయతీ పరిధిలో వెలసిన శ్రీ మల్లెంకొండ స్వామివారిని బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి విజయమ్మ గారు, స్టేట్ డైరెక్టర్ శ్రీ వద్దిబోయిన ప్రసాద్ రెడ్డి గారు శుక్రవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
సోమవారం 26-01-2026

# ఓటు వజ్రాయుధం




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 25:**

18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును కల్పించుకోవాలని అధికారులు సూచించారు. ఓటర్ల జాతీయ దినోత్సవం సందర్భంగా బండి ఆత్మకూరు మండలంలో ని గ్రామాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం బూత్ స్థాయి అధికారులు నిర్వహించారు. ర్యాలీలు నిర్వహించిన అనంతరం ప్రజలతో ప్రతిజ్ఞలు చేయించారు. ఓటు హక్కు రాజ్యాంగం ఇచ్చిన అధ్యాయం లాంటిదని ఆ ఓటు యొక్క ప్రాధాన్యతను అందరూ తెలుసుకోవాలని అధికారులు అవగాహన కల్పించారు. దేశంలో 18 సంవత్సరాల ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వాలను ఎన్నుకోవాలి అన్న కూల్చివేయాలన్నా ఓటుకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. లింగాపురం గ్రామంలో బూతుల వద్ద బిఎల్ఓ రాములమ్మ ఖాజా తదితరులు ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు.

## మహిళా చట్టాలపైన అవగాహన సదస్సు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఒకటో పట్టణ సీఐ చంద్రశేఖర్.**



**ఆదోని (పల్లె వెలుగు):**



ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ కాలనీలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆధ్వర్యంలో మహిళలు, ఆడపిల్లపైన లైంగిక దాడుల జరిగితే లేదా ఎవరైనా లైంగిక దాడులు చేయాలనే ఆలోచన కలిగితే ప్రభుత్వం తీసుకునే కఠినమైన చట్టాలను గురించి అవగాహన కోసం ఆదోని 1పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ అమరావతి నగర్ కాలనీలో ఎవరైనా చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన, జూదము,అక్రమ సారా మొదలైన చట్టవ్యతిరేకమైన పనులు చేసిన కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, సమాజహిత కార్యక్రమాలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ, పరుశురాం, యశోదమ్మ, ఫాతిమా,చంద్రకళ మరియు ఎఎస్సై తిరుపాలు నాయక్, వీర శేఖర్, రైటర్ అశోక్ మహిళా పోలీసులు సింధు, హైమవతి పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన నేరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ బాలిక

**నంద్యాల బ్యూరో జనవరి 25 (పల్లె వెలుగు):**






ఈనెల 25వ తేదీన నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ కాలేజ్ ఆవరణలోని శ్రీ స్వామి వివేకానంద ఆడిటోరియంలో జరిగినటువంటి నంద్యాల జిల్లా స్థాయి చదరంగ పోటీలలో నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ క్రీడాకారుని ఏ లక్ష్మీ గీతిక పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లాలో రెండవ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఎండి నంద గుప్త ,రోహిత్ తెలిపారు.ఈ పోటీలు నంద్యాల డిస్టిక్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగినవి త్వరలో జరగబోవు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని నేరవటి మేనేజ్మెంట్ ఏ లక్ష్మీ గీతికను అభినందించారు.

# భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు






**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

శ్రీ ఖండే ఆనంద్ గురూజీ ఆధ్వర్యంలో ఆయుష్ యోగా కేంద్రం నందు ముఖ్య అతిథులుగా డాక్టర్ ఉదయ శంకర్ కౌన్సిలర్ కండె శ్యాంసుందర లాల్ హాజరు కాగా రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ఆనంద్ గురూజీ సూర్య నమస్కారం యొక్క ఆవశ్యకతను తెలుపుతూ ఇచ్చాకుల కాలం నుండి భారతదేశంలో పురుడు పోసుకున్న సూర్య నమస్కారాలను పాశ్చాత్య దేశస్తులు పరిశోధనలు చేసి కొద్ది మందిపై సూర్య నమస్కారాలు శిక్షణ ఇచ్చి ఆరు నెలల తర్వాత వారిలో గణనీయమైన మార్పును గమనించారని సూర్య నమస్కారాల వల్ల షుగర్, బీపీ, థైరాయిడ్ పేరా థైరాయిడ్ గ్రంధులు కూడా సాధారణ స్థితిలో పనిచేస్తాయని, బ్యాక్ పేయిన్ సమస్యతో బాధపడేవారు తేలికపాటి మార్పుతో సమస్యను తొలగించుకోవచ్చని తెలియజేశారు, ఈ సందర్భంగా అపర్ణ దీపిక మాట్లాడుతూ సూర్య నమస్కారాల మంత్రోచ్చారణ వలన నాడులు స్పందిస్తాయని మాట తీరు స్పష్టంగా ఉంటుందని మూలాధార చక్రం నుండి అనాహత చక్రం వరకు అన్ని నాడులు శుద్ధి చేయబడతాయని మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని తెలియజేశారు. అతిథులుగా హాజరైన డాక్టర్ ఉదయ్ శంకర్ కండె శ్యామ్సుందర్లాల్ మాట్లాడుతూ సూర్యరశ్మి వల్ల సృష్టిలో 84 లక్షల జీవరాసులు ప్రాణశక్తి తీసుకోవాలన్న ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలి అంటే సూర్య భగవానుని ప్రార్థించాలి పుట్టిన పిల్లల దగ్గర నుండి జన్మించిన తర్వాత ఉదయాన్నే సూర్య రష్మీ తగలాలని తెలియజేశారు . ఎంతోమంది శాస్త్రజ్ఞులు ఆధ్వర్యంలో సూర్య నమస్కారాలపై పరిశోధనలు చేశారన్నారు. సూర్యుడు 24 గంటలు ఎక్కడో ఒక చోట ఉదయిస్తూనే ఉంటాడు. అటువంటి సూర్య భగవానుని రథసప్తమి వేడుకలను ఆనంద్ గురూజీ ఆధ్వర్యంలో కేంద్రం నందు వేడుకలకు మమల్ని ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ నిరంతరము యోగాకే పరిమితం కాకుండా సభ్యులను భారత్ వికాస్ పరిషత్ లో చేర్చి సమాజ సేవకు ఇప్పటికీ నేత్రదానం 25 మంది దాకా చేపించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం నందు కండె సులోచన శాంతి, టీచర్ వసుమతి, నాగరాజు, మధు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు







**సంతే కుడ్లూరు గ్రామంలో 9వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు.**

**స్వామివారిని దర్శించుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఆదోని మండలం సంతేకుడ్లూరు గ్రామంలో శ్రీ లక్ష్మి చెన్నకేశ్వర స్వామి వారి నవ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామంలో సామూహిక వివాహ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గ్రామ ప్రజలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఈ కార్యక్రమానికి హాజరై శ్రీ లక్ష్మి చెన్నకేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఈరోజు జరిగిన సామూహిక వివాహాలలో పాల్గొన్న వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి








**-ఎమ్మార్వో నిజాముద్దీన్**

**-అధికారులు, విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ**

**హోళగుంద పల్లె వెలుగు జనవరి25**

ప్రజాస్వామ్యం సజావుగా సాగాలంటే ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని హోళగుంద ఎమ్మార్వో నిజాముద్దీన్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఆదివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. ఓటు హక్కు ప్రాధాన్యం పై ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో ప్రతిజ్ఞ చేశారు. మండల కేంద్రంలోని కస్తూరిబాయ్ గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులు ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతీ ఒక్కరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, ప్రలోభాలకు లొంగకుండా, ఒత్తిడులకు లోనవకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1

# నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్య వైజ్ఞానిక సదస్సు







సదస్సు ప్రారంభించిన ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ.నంద్యాలకు చెందిన 14 మంది వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు వక్తులతో ప్రసంగం. వైద్యులు నిరంతరం తమ వైద్య పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి: డాక్టర్ రవి కృష్ణ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల ఐఎంఏ, నంద్యాల యూరాలజీ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ అకాడమిక్ విభాగం,మహిళా వైద్య విభాగం నిర్వహణలో ఆదివారం స్థానిక మధుమణి నర్సింగ్ హోమ్ సమావేశ భవనంలో వైద్య వైజ్ఞానిక సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ శాఖకు చెందిన 14 మంది వివిధ స్పెషాలిటీ విభాగాలకు చెందిన వైద్యనిపుణులు మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా ప్రసంగించి వైద్య రంగంలో వస్తున్న వినూత్న విధానాలపై వైద్యులకు అవగాహన కల్పించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ అధ్యక్షతన, నంద్యాల యూరాలజీ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ భార్గవ్ రెడ్డి పర్యవేక్షణలో ,ఐఎంఏ నంద్యాల అకాడమిక్ విభాగం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ లలిత ల నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఒకే శాఖ కు చెందిన 14 మంది వైద్య నిపుణులు వక్తలుగా సదస్సు నిర్వహించడం రాష్ట్రంలో ఇదే మొదటిసారి కావడం విశేషమని అన్నారు. వైద్యులు తమ వైద్య పరిజ్ఞానాన్ని నిరంతరం పెంచుకుంటూ నూతన ఆవిష్కరణలు, చికిత్సలు గురించి తెలుసుకోవాలని, తద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి ఆస్కారం ఏర్పడుతుందని అన్నారు. అందుకోసమే ఈ నిరంతర వైద్య విద్యా సదస్సులు వైద్యుల కోసం నిర్వహిస్తున్నామని అన్నారు.ఏపీ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులుగా వచ్చిన డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఏపీ మెడికల్ కౌన్సిల్ ఈ సదస్సుకు రెండు అకాడమిక్ క్రెడిట్ పాయింట్స్ కేటాయించారని, ప్రాక్టీస్ చేస్తున్న ప్రతి వైద్యుడు సంవత్సరానికి ఇటువంటి ఆరు పాయింట్లు కలిగి ఉండాలని, వారు తమ రిజిస్ట్రేషన్ ను రెన్యువల్ చేసుకునే సమయంలో ఈ పాయింట్లను పరిగణనలోనికి తీసుకుని మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయడం జరుగుతుందని అన్నారు. సదస్సులో వివిధ అంశాలపై డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ భార్గవర్ధన్ రెడ్డి, డాక్టర్ వరదరాజ్, డాక్టర్ హిందూమతి, డాక్టర్ కోటి శ్రీనివాస్, డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ అరుణ కుమారి, డాక్టర్ రవీందర్, డాక్టర్ శ్రీ హర్ష, డాక్టర్ శివ, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ పవన్ ప్రసంగించారు.ఐఎంఏ నంద్యాల అకాడమిక్ విభాగం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ లలిత, కోఆర్డినేటర్ డాక్టర్ సుష్మ, కోశాధికారి డాక్టర్ శశికిరణ్ లు ఈ సదస్సు నిర్వహించారు.సదస్సుకు అధిక సంఖ్యలో నంద్యాల పరిసర ప్రాంతాల వైద్యులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు,ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ వసుధ, డాక్టర్ హరిత, నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, కార్యదర్శి డాక్టర్ శైలజ, గౌరవ అధ్యక్షులు డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద పాల్గొన్నారు.

# దేవరగట్టులో విశేష పూజలు



హోళగుంద పల్లె వెలుగు జనవరి25

ఆదివారం రథ సప్తమి సందర్భంగా దేవరగట్టు శ్రీ మళమాల్లేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అర్చకులు మల్లయ్య స్వామి, మహే స్వామి తెలిపారు. పూజలో భాగంగా స్వామి అమ్మవార్లకు అభిషేకం బిల్వార్చన బండారు అర్చన అమ్మవారి కుంకుమార్చన చేసి పూలమాలలతో తమలపాకులతో ప్రత్యేకంగా అలంకరించినట్లు తెలిపారు. స్వామివారికి రుద్రాభిషేకం చేసి శివ స్వాములు శివ మాలాధారణ స్వామివారి సన్నిధిలో ధరించారు. దక్షిణానికి విచ్చేసిన భక్తులు మెట్టు మెట్టుకు కుంకుమ, బండార అంటిస్తూ కర్పూరం వెలిగిస్తూ కొండపైకి ఎక్కి స్వామి అమ్మవారు దర్శించుకున్నారు. దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు.



# అతిరథ మహారధుల సమక్షంలో ముళ్ల రజాక్ ప్రమాణ స్వీకారం

జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా ముళ్ళ రజాక్ కు టిడిపి సముచిత స్థానం.

భూమా నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి కృషి ముళ్ల రజాక్.

రుద్రవరం. పల్లె వెలుగు :



మండల పరిధిలోని చిలకలూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఆదివారం నంద్యాల జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో జరిగినటువంటి ప్రమాణ స్వీకారం అతిరథ మహారధుల సమక్షంలో జరిగింది.

ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియ భార్గవ్ రామ్ ,జగత్ విద్యాత్ రెడ్డి సారథ్యంలో ముల్లా రజాక్ కి నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా తెలుగుదేశం పార్టీ తనకు పదవీ బాధ్యతలు అప్పగించిందని ముళ్ల రజాక్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు ప్రముఖుల హర్షద్వానాలు ఆనందోత్సవాల మధ్య ముళ్ళ రజాక్ ప్రమాణస్వీకార కార్యక్రమం అత్యంత వైభవంగా ఉత్సాహబరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ముళ్ల రజాక్ మాట్లాడుతూ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ సారథ్యంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కార్యకర్తల అభివృద్ధి సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానని కార్యకర్తల హర్షద్వానాల మధ్య ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి,ఎన్ఎండి ఫరూక్ మరియు ఎంఎల్ఏ నంద్యాల జిల్లా ప్రముఖ పార్టీ నేత గౌరు చరితారెడ్డి ఎన్ఎండి ఫిరోజ్ ఇతర పార్టీ ప్రముఖులు మరియు రుద్రవరం మండలం చిలకలూరు గ్రామం నుండి ఈడిగ రాముడు ముల్లా అన్వర్ సిరివెళ్ల హుస్సేన్ భాష ముళ్ల ఇమామ్ హుస్సేన్ ముళ్ల వన్నూరు సాహెబ్ గోపాల్ లక్ష్మీకాంత్ మాచినేనిపల్లి శ్రీను మందలూరు భాస్కర్ రెడ్డి కొమ్మలపాటి రాజారావు అల్లాడి శేఖర్ ముళ్ళ వన్నూర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల కవాతు రిహార్సల్స్ ను పరిశీలించిన అడిషనల్ ఎస్పీలు








పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

జనవరి 26 న నిర్వహించనున్న గణ తంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పోలీసు అధికారులకు ఆదేశించారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలోని పేరడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్ రిహార్సల్స్ నిర్వహించారు. ఈ సంధర్బంగా పరేడ్ రిహార్సల్స్ కు అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా , కృష్ణ మోహన్ హాజరై, గౌరవ వందనం స్వీకరించారు. కవాతును పరిశీలించారు. జాతీయ పతాకం ఆవిష్కరణ , అతిధుల గ్యాలరీలు, స్టాల్స్ ను అడిషనల్ ఎస్పీలు పరిశీలించారు. ఈ వేడుకలకు అతిథులు, ప్రముఖులు, విద్యార్థులు హాజరవుతున్నందున అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని , వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై పోలీసు సిబ్బందికి పలు సూచలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు డిఎస్పీ ప్రసాద్, ఆర్ ఐలు , ఆర్ ఎస్సైలు, సివిల్, ఎఆర్, ఎన్ సిసి, స్కౌట్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు

రుద్రవరం.పల్లె వెలుగు:





రుద్రవరం సమీపంలో వెలిసిన శ్రీ లక్ష్మీ గోదా సమేత వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ మాట్లాడుతూ సూర్యుడు ఈరోజు నుంచి ఉత్తర దశకు తన దిశను మార్చుకుని పయనిస్తారు. అందువల్లనే రథసప్తమి వేడుకలను ఈరోజు జరుపుకుంటున్నాం. ఈరోజు నుంచి వాతావరణంలో వేడిమి ఉంటుందన్నారు. ఈ వేడుకల్లో కోలాటం ప్రదర్శించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు రంగనాయకుల శెట్టి, కోశాధికారి ఈడికి కానాల నరసింహులు పలువురు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అక్షర యోధుల 'అక్షయ' సంకల్పం: సేవలో తరించిన యూజేఎఫ్

వృద్ధుల ఆశీస్సులతో 'యూజేఎఫ్' 2026 క్యాలెండర్ ఆవిష్కరణ. అమ్మ వృద్ధాశ్రమంలో ఘనంగా ఫోరం వార్షికోత్సవం. సామాజిక బాధ్యతలో జర్నలిస్టుల ముందడుగు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో





వార్తా సేకరణలోనే కాదు.. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలోనూ తాము ముందుంటామని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యూజేఎఫ్) మరోసారి నిరూపించింది. ఫోరం వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం నగరంలోని మద్దూర్ నగర్ 'అమ్మ' వృద్ధాశ్రమం, షరీన్ నగర్ మిలీనియం బాప్టిస్ట్ చర్చిలో ఫోరం 2026 నూతన క్యాలెండర్‌ను వైభవంగా ఆవిష్కరించారు. సేవా కార్యక్రమాలతో వార్షికోత్సవం: యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ, నగర అధ్యక్షులు పి. నాగేంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో.. వృద్ధాశ్రమంలోని పెద్దల చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేపట్టారు. అనంతరం వృద్ధులకు పండ్ల పంపిణీ చేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతూనే, సమాజ హితం కోసం నిరంతరం కృషి చేస్తామని పునరుద్ఘాటించారు. ముఖ్య అతిథుల ప్రశంసలు: కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారత చైతన్య యువజన నాయకులు కంది వరుణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. సమాజ సమస్యలను ఎత్తిచూపే జర్నలిస్టులు ఇలా సేవా దృక్పథంతో పనిచేయడం స్ఫూర్తిదాయకమన్నారు. మిలీనియం చర్చిలో సీనియర్ సంఘ కాపరి రెవరెండ్ డాక్టర్ కె.జె. విజయ్ కుమార్, హనోక్ దేవసుజై ప్రార్థనలు నిర్వహించి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో యూజేఎఫ్ వ్యవస్థాపక సహాయ కార్యదర్శి గిలిగిత్త విజయ్ కుమార్, యు. రాజశేఖర్, సభ్యులు వి. విజయ్ కుమార్, మల్లికార్జున, బి. ఆజాద్, ఆశ్రమ నిర్వాహకులు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
సోమవారం 26-01-2026

## అటవీ వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత



**రుద్రవరం.పల్లె వెలుగు:**
అటవీ వన్య ప్రాణుల సంరక్షణ అందరి బాధ్యతని సెక్షన్ ఆఫీసర్ రాణెమ్మ తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ అనురాగ్ మీనా డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ నంద్యాల వారి ఆదేశాల మేరకు సబ్ డీఎఫ్ ఓ శ్రీనివాస రెడ్డి , రేంజ్ ఆఫీసర్ ఎస్ ముర్తుజావలీ వారి ఆదేశాల మేరకు మండలంలోని రెడ్డిపల్లి, ఆర్ నాగులవరం, రుద్రవరం, అప్పనపల్లి గ్రామాల్లో మంజు భార్గవి కళాజాత, ప్రతాప్, మ్యూజిక్ కళాకారుడు మరియు కార్తీక్ డప్పు కళాకారుడు నంద్యాల వారిచే మ్యాజిక్ షో ,జానపద గేయాల ద్వారా అటవీ సంరక్షణ , వన్యప్రాణుల సంరక్షణ, గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. అడవిలోనికి ప్లాస్టిక్ తీసుకువెళ్లకూడదని , చెట్లను నరక వద్దని, అడవికి నిప్పు పెట్టవద్దని, అడవిలో మంటలు చెలరేగినప్పుడు గ్రామ ప్రజలు మరియు భక్తులు అటవీ అధికారులకు సహకరించాలని, అటవీ అధికారులు మరియు గ్రామ ప్రజలు మరియు భక్తులు అందరూ అడవులను అభివృద్ధి చేయటానికి మరియు అడవిలో ప్లాస్టిక్ నిర్మూలనకు అడవిలో మంటలను ఆర్పడానికి,గ్రామాలలోనికి వన్యప్రాణులు వస్తే ఆ విషయం అటవీ అధికారులకు తెలియజేయాలని మరియు అటవీ అధికారులకు సహకరించాలని , పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ సురేంద్ర గౌడ్, నాగేష్, మేస్త్రి కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.**



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న సి బెళగల్ ఎస్ఐ

**సి బెళగల్ పల్లెవెలుగు జనవరి 26**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి**



కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు సి.బెళగల్ ఎస్సై వేణుగోపాల్ రాజు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# శ్రీశైలం మల్లన్న ఆలయానికి పెరిగిన భక్తులు రద్దీ









**పల్లె వెలుగు శ్రీశైలం**
వరుసగా సెలవులు రావడంతో స్వామి అమ్మవార్ల కు మొక్కులు తీర్చుకునేందుకు దర్శనానికి భారీగా వచ్చిన భక్తులు. ఉచిత,శీఘ్ర,అతిశీఘ్ర,దర్శనానికి క్యూలైన్ల ద్వారా స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్న భక్తులు. శ్రీస్వామి అమ్మవార్ల దర్శనానికి 3 గంటల సమయం పడుతుంది. భక్తుల రద్దీ దృష్ట్యా శని,ఆది, సోమవారాలలో ఆర్జిత అభిషేకాలు,కుంకుమార్చనలు నిలుపుదల చేసిన అధికారులు. ఆన్లైన్లో టికెట్లు బుక్ చేసుకున్న భక్తులకు మూడు విడతలుగా స్పర్శ దర్శనానికి అనుమతిస్తున్న అధికారులు.నంద్యాల జిల్లా అష్టాదశ శక్తిపీఠం,ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం కి భక్తులు పోటెత్తారు క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి వరుసగా సెలవులు రావడంతో స్వామి అమ్మవార్లకు మొక్కులు తీర్చుకునేందుకు దర్శనానికి భారీగా తరలి వచ్చిన భక్తులు క్షేత్రమంత భక్తజనంతో సందడి వాతావరణం నెలకొంది భక్తులు వేకువజామున నుండే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల దర్శనార్థమై క్యూలైన్స్ లో దర్శన కంపార్టుమెంట్లలో బారులు తీరారు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానికి సుమారు 3 గంటల సమయం పడుతుంది మరోపక్క భక్తులు రద్దీ దృష్ట్యా శని, ఆది, సోమవారలో ఆర్జిత అభిషేకాలు, కుంకుమార్చన నిలుపుదల చేసిన అధికారులు,సామాన్య భక్తులకు ఉచిత,శీఘ్ర,అతిశీఘ్ర, దర్శనానికి క్యూలైన్ల ద్వారా స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు,ఆన్లైన్లో విఐపి బ్రేక్ టికెట్లు బుక్ చేసుకున్న భక్తులకు మూడు విడతలుగా ఉదయం 7:30 కు మధ్యాహ్నం ర2.30 కు రాత్రి 9 గంటలకు మాత్రమే స్పర్శ దర్శనానికి అనుమతిస్తున్న అధికారులు,భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ క్యూలైన్లలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకునేలా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు దర్శనార్థమై క్యూలైన్లు,కంపార్ట్మెంట్లలో ఉన్న భక్తులకు ఎప్పటికప్పుడు అల్పాహారం,బిస్కెట్స్ మంచినీరు అందిస్తున్నామని దేవస్థానం ఈవో శ్రీనివాసరావు తెలిపారు.

# మహిళల భద్రతే సమాజ భవిష్యత్తు ఆడపిల్లల ఆత్మరక్షణ గూడూరు ఎస్సై




**గూడూరు పల్లెవెలుగు జనవరి 25**
గూడూరు పోలీస్ స్టేషన్ నందు ఈ నెల 18-01-2026 తేదీన పొన్నకల్ గ్రామానికి చెందిన ఒక మైనర్ బాలిక అదృశ్యమైనట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు గూడూరు పోలీసులు కేసు నమోదు చేసి ప్రాథమిక దర్యాప్తు చేపట్టారు.ఈ క్రమంలో, 21-01-2026 తేదీన ఫిర్యాదుదారురాలు బాలికతో కలిసి గూడూరు పోలీసు స్టేషన్‌కు వచ్చి రాతపూర్వక నివేదికను సమర్పించారు. బాలిక ఇచ్చిన వాంగ్మూలం మరియు ఫిర్యాదు ఆధారంగా, ఈ కేసును 'మిస్సింగ్ కేసు' నుండి భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 87 ఆర్/ డబ్ల్యూ 3(5) మరియు పోక్సో చట్టం సెక్షన్ 3(ఏ), 4 కిందకు మారుస్తూ తీవ్రమైన నేరంగా నమోదు చేయడం జరిగింది.బాధితురాలిని తక్షణమే కోడుమూరు సి.హెచ్.సి వైద్యుని వద్దకు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించడమైనది. ఇందుకు సంబంధించిన సాక్ష్యాధారాలను ఫోరెన్సిక్ విశ్లేషణ కోసం ఆర్.ఎఫ్.ఎస్.ఎల్ కు పంపడం జరిగింది.అదే విధంగా వన్ స్టాప్ సెంటర్ లో మహిళా సబ్ ఇన్‌స్పెక్టర్ ద్వారా బాధితురాలి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయడం జరిగినది. అనంతరం గౌరవనీయ మెజిస్ట్రేట్ ఎదుట బాలిక వాంగ్మూలాన్ని నమోదు చేయించడం జరిగింది.బాలికకు మానసిక ధైర్యాన్ని అందించేందుకు మరియు కౌన్సెలింగ్ నిమిత్తం చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి పంపడం జరిగింది.దర్యాప్తులో సేకరించిన సాక్ష్యాధారాల ఆధారంగా ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఏ 1 ని అరెస్ట్ చేయడం జరిగినది. నిందితుడిని కర్నూలులోని గౌరవనీయ జె.ఎం.ఎఫ్.సి ప్రత్యేక మొబైల్ కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం నిందితుడికి రిమాండ్ విధించింది. మహిళలు మరియు పిల్లల రక్షణ విషయంలో గూడూరు పోలీసులు అత్యంత కఠినంగా వ్యవహరిస్తారని, నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.

# శ్రీ మతంగ మహాపీఠం ఆధ్వర్యంలో ఒంటిమిట్ట లో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు

**ఒంటిమిట్ట పల్లి వెలుగు ప్రతినిధి జనవరి 25:**





ఒంటిమిట్ట మండల కేంద్రంలోని ఏకశిలా నగరం నందు శ్రీ మాతంగ మహాపీఠం ఆధ్వర్యంలో రథసప్తమి పురస్కరించుకొని శ్రీ కోదండ రామస్వామి ఆలయ సమీపము ఉన్న రామతీర్థ లక్ష్మణ తీర్థ దగ్గర నుండి శ్రీశ్రీ మాతాంగ మహాపీఠం పీఠాధిపతులు శ్రీ మాతంగానందగిరి స్వాముల వారు భక్తులను రామ లక్ష్మణ తీర్థాలలో శ్రీ సూర్య భగన్నారాయణ మంత్రముతో ఆర్క పత్రములతో సర్వరోగ నివారణ కోసం భక్తులకు అనుస్టనం చేసి ఆశీర్వాదం ఇచ్చినారు. అక్కడ నుంచి భక్తులతో నగర సంకీర్తన చేసుకుంటూ ఏకశిలా నగరంలోని కళా వీధిలో స్వయంభు గా దర్శనమిస్తున్న శ్రీ శ్రీ ఆది జాంబవంతుని మూలవిరాట్ దగ్గర విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం పురవీధుల నుండి నగర సంకీర్తనతో వచ్చి శ్రీ కోదండ రామస్వామి కి భక్తాగ్రేశ్వరులైనటువంటి భక్త మాల ఓబన్న మంటపము దగ్గర పూలమాలవేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం శ్రీ కోదండ రామస్వామి దేవాలయ ప్రధాన అర్చకులవారు శ్రీ రాఘవాచార్యులు పూర్ణకుంభంతో ఆహ్వానించి శ్రీ సీతారామ లక్ష్మణ సమేత స్వాములవారి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మాతంగ మహాపీఠం మేనేజర్ కే నాగభూషణం గారు గొల్లపల్లి గురవయ్య గారు అరవింద గారు లీలా కృష్ణా గారు యానాది గారు గంగిరెడ్డి గారు శివరాజ్ కుమార్ నంద్యాల వెంకటేష్, మల్లేశ్వర్ రెడ్డి గారు తదిత భక్తులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499



# అవినీతి అంతం అందించడమే ప్రభుత్వ అధికారులతో పేదలకు పని చేయించడమే







**నేషనల్ యాంటీ కరప్షన్ అండ్ ఆపరేషన్ ట్రస్ట్ వరల్డ్ స్వచ్ఛంద సంస్థ నేషనల్ యాంటీ కరప్షన్ అండ్ ట్రస్ట్ వరల్డ్ స్వచ్ఛంద జాతీయ అధ్యక్షురాలు రోజా**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 25

నేషనల్ యాంటీ కరప్షన్ అండ్ ట్రస్ట్ వరల్డ్ స్వచ్ఛంద రాష్ట్ర అధ్యక్షుడు బడేషానేషనల్ యాంటీ కరప్షన్ విస్తృత స్థాయి సమావేశంలో మరియు సభ్యులను ఉద్దేశించి జాతీయ అధ్యక్షురాలు రోజా రాష్ట్ర అధ్యక్షుడు బడే సాబ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. సమాజంలో నానాటికి అవినీతి అనేది పెరిగిపోతుంది ప్రతి చిన్న విషయానికి కూడా ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి అనేది విచ్చలివిడిగా జరుగుతుంది. ప్రజలు ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం అంటే ఒక పెద్ద సవాల్ అని చెప్పవచ్చు ఎక్కడ కూడా పని జరగక వారి అడిగిన డబ్బులు ఇవ్వలేక ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం మన బాధ్యత . దీనితోపాటు యాంటీ కరప్షన్ సభ్యులకు ఐడెంటి కార్డులను ఇవ్వడం జరిగింది..కార్యక్రమంలో యాంటీ కరప్షన్ సీనియర్ సభ్యులు మల్లికార్జున్ రావు, ప్రకాష్, సుదర్శన్ రెడ్డి, ప్రసన్న కూమార్,చంద్ర, తాహెర్ ,మోహన్ రెడ్డి, అన్న మద్దిలేటి పందికోన ఈరన్న యాంటీ కరప్షన్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పల్లె వెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ







**-అతి తక్కువ కాలంలో ప్రజాదరణ పొందిన పల్లె వెలుగు దినపత్రిక.**

**-క్యాలెండర్ ను ఆవిష్కరించిన ప్రముఖ నాయకులు, అధికారులు.**

ఆదోని (పల్లె వెలుగు):

అనతికాలంలోనే ప్రజల ఆదరణను పొందిన పల్లె వెలుగు దినపత్రిక అని ప్రముఖ నాయకులు అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోలినేని సూర్యనారాయణ, ఆదోని డివిజన్ పరిధిలో ఆస్పరి సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్, ఆదోని నియోజకవర్గం వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, ఆదోని జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆవుల హరిబాబు పల్లె వెలుగు దినపత్రికి క్యాలెండరు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ప్రభుత్వ అభివృద్ధి పథకాలు మరియు సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంతో పాటు ప్రజా సమస్యలను అధికారులకు తెలియజేయడంలో వార్త కథనాలు అందించడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభ్యున్నతి చెందాలని వారు కోరారు. కార్యక్రమంలో పల్లె వెలుగు దినపత్రిక ఇంచార్జ్ విరుపాక్షి రెడ్డి,నంది పత్రిక సీనియర్ జర్నలిస్ట్ మహేష్ యాదవ్, జర్నలిస్ట్ గెలుపు పాండవగల్లు వెంకటేష్ పాల్గొన్నారు.

# ఈనెల 26న రైతు, కార్మికుల సమస్యలపై మోటార్ సైకిల్ ర్యాలీ




సూర్యాపేట జనవరి 25 పల్లె వెలుగు:

విత్తన చట్టం ను,విద్యుత్ బిల్లు ను,వి బి జీ రామ్ జీ పథకం ని 4 లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని ఈనెల 26న మోటార్ సైకిల్ ద్వారా నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు స్థానిక ధర్మ బిక్షం భవన్లో జరిగిన సమావేశం లో వెల్లడించారు . ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రరైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్ ,తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి ,అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, ఏఐకేఎఫ్ రాష్ట్ర నాయకులు వరికుప్పల వెంకన్న మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక రంగాల సమస్యలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయని వీటిని పరిష్కరించడంలో పాలకులు విఫలం చెందారన్నారు . ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అప్పులు ఆత్మహత్యలు ఆగడం లేదని వీటికి కారణం ప్రభుత్వ ద్వంద విధానాలు అన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా ఎస్ కే యం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగుతున్నాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు మరచి నల్ల చట్టాలను దొడ్డి దారిన తీసుకురావడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తుందన్నారు. రైతు కార్మిక వ్యతిరేక విధానాల నిరసిస్తూ జనవరి 26న జరిగే మోటార్ సైకిల్ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్ ఏఐకేఎఫ్ రాష్ట్ర నాయకుడు ఎస్కే నజీర్ సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరసయ్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ భూతం- మనం కతం అనే నాటకాన్ని ప్రదర్శించిన చిన్నారులు

సూర్యాపేట రూరల్ జనవరి 24 పల్లె వెలుగు

గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పిల్లలమర్రి ప్రాథమిక పాఠశాల హరిజనవాడ పాఠశాల నందు శనివారం చిన్నారులు ప్లాస్టిక్ భూతం-మనం హతం అనే చిన్న నాటకాన్ని ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. పర్యావరణం మన బాధ్యత అనే అంశంపై వ్యాసరచన పోటీలో పాల్గొన్నారు. గ్రీన్ క్లబ్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులు చాలా చక్కని అభినయాన్ని ప్రదర్శించారని ప్రశంసించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్ధాలని విద్యార్థులకు వివరించారు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులందరికీ ఉచితంగా చేతి సంచులను అందజేశారు ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు మిరియాల వెంకటేశ్వర్లు, తల్లాడ రామచంద్రయ్య, పాఠశాల ఉపాధ్యాయులు సుజాత, సబిత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# జిల్లా జాయింట్ సెక్రటరీ గా ప్రమాణ స్వీకారం చేసిన బొల్లి సౌభాగ్యవతి

**-ఘనంగా సత్కరించిన 38వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ కు చెందిన బొల్లి సౌభాగ్యవతి కి జిల్లా జాయింట్ సెక్రటరీగా పదవి స్వీకరించి ఈరోజు ఉదయం చాపిరేవుల సమీపంలోని ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా అధ్యక్షులుగా గౌరు చరితారెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్ ఎం డి.ఫిరోజ్ అలాగే జిల్లా జాయింట్ సెక్రటరీ గా బొల్లి సౌభాగ్యవతి ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా 38వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు సౌభాగ్యవతి ని ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డే నాగేంద్ర, హిమామ్ హుస్సేన్, మధురెడ్డి,లింగమయ్య, శంకర్ గౌడ్, ప్రవీణ్, వెంకటేశ్వర రెడ్డి, నాగ శేషులు, చిన్న రాయుడు తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు·



# ఘనంగా ఒంటిమిట్టలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహణ అవగాహన ర్యాలీ మానవహారం ఓటర్ల ప్రతిజ్ఞతో చైతన్య స్ఫూర్తి




ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి జనవరి 25 :

ఒంటిమిట్ట మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం ప్రజల్లో ఓటు హక్కు పట్ల చైతన్యం కలిగించే ఉద్దేశంతో విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం నుండి కోదండరామాలయం వరకు అవగాహన ర్యాలీ చేపట్టి ప్రజలకు ఓటు విలువను వివరించారు.ఈ ర్యాలీలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, ఓటు అనేది ప్రతి పౌరుడికి లభించిన అమూల్యమైన రాజ్యాంగ హక్కు అని, ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరును నమోదు చేసుకుని ఎన్నికల సమయంలో తప్పకుండా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు.డి.టి. అంజన గౌరీ, . శ్రీ సాయి భారతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుబ్బరామయ్య, ఆర్.ఐ. భాస్కర్ రెడ్డి, ఒంటిమిట్ట వీఆర్ఓ అంజి తదితరులు కూడా ఓటు హక్కు ప్రాధాన్యతపై వివరించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు ఓటు విలువను తెలియజేయాలని సూచించారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
సోమవారం 26-01-2026

## ఓటు వజ్రాయుధం.. సద్వినియోగం చేసుకోవాలి:

### బీఎస్పీ జిల్లా ఇన్చార్జ్ గాడి అరుణ్ కుమార్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత శక్తివంతమైనదని, సరైన ప్రజా ప్రతినిధులను ఎన్నుకునేందుకు భారత రాజ్యాంగం ప్రజలకు కల్పించిన అద్భుతమైన అవకాశం 'ఓటు' అని బీఎస్పీ కర్నూలు జిల్లా ఇన్చార్జ్ గాడి అరుణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన 'జాతీయ ఓటర్ల దినోత్సవం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు: అక్షరాస్యతపై ఆందోళన: కర్నూలు జిల్లాలో అక్షరాస్యత శాతం కేవలం 57% మాత్రమే ఉండటం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తక్కువ అక్షరాస్యత ఉన్న ప్రాంతాల్లో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వానికి విన్నపం: యువతను చైతన్యపరిచి, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఓటు ప్రాముఖ్యత: రాజ్యాంగం ఇచ్చిన ఈ 'వజ్రాయుధాన్ని' ప్రలోభాలకు లొంగకుండా, బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, రాజకీయ నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కోసం 22వ రోజు కొనసాగిన దీక్షలు

**-సంఘీభావం తెలిపిన మాజీ కాంగ్రెస్ మంత్రి మూలింటి మారెప్ప**





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 25**

ఎమ్మిగనూరు జిల్లా కోసం దాదాపు 22వ రోజు ఎమ్మిగనూరు ప్రధాన కూడలిలో దీక్షలో కొనసాగుతున్నాయి. మాజీ కాంగ్రెస్ మంత్రి మూలింటి మారెప్ప ఎమ్మిగనూరు జిల్లా సాధన జేఏసీ శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ సంఘీభావాన్ని తెలిపారు. ఆదోని కంటే ఎమ్మిగనూరు జిల్లా కావడానికి ఎక్కువ శాతం ఆస్కారం ఉన్నదని మారెప్ప తెలిపారు. నిన్నటి రోజున ఆదోని బంద్ ప్రభావం పెద్దగా కనిపించకపోవడం ప్రజలు సంపూర్ణంగా తిరస్కరించటం ఎమ్మిగనూరు జిల్లాకి లైన్ క్లియర్ అయినట్టేనని ఎమ్మిగనూరు జేఎసి నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ బంద్ వ్యతిరేకతతోనైనా అధికారులు మరియు అధికార పార్టీ నాయకులు ఎమ్మిగనూరు గురించి ఆలోచన చేయాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.ఆదోనిలో పరిశ్రమలున్న వాణిజ్య వ్యాపార సంస్థలు ఉన్న త్రాగడానికి నీరు లేకపోవడం మరియు ప్రభుత్వ భూములు లేకపోవడం ఆదోని జిల్లాకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్ని అర్హతలు అన్ని భౌగోళిక పరిస్థితులు అనుకూలిస్తున్న ఎమ్మిగనూరు జిల్లాకు ప్రభుత్వం తప్పకుండా అంగీకరిస్తుందని జేఏసీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేష్ రంగయ్య చార్లెస్ చిన్న ప్రసాద్ రాజోలప్ప గోవిందమ్మ బతుకమ్మ రాము నాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలు



**వెల్దండ జనవరి 25 ప్రతినిధి/ రామాంజనేయులు (పల్లె వెలుగు దినపత్రిక):**

ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలని వెల్దండ ఉప తహసీల్దార్ మహమ్మద్ అలీ అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, సరైన ప్రజాప్రతినిధిని ఎన్నుకుంటే మనకు ప్రశ్నించే హక్కు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను ముదిరాజ్, జూనియర్ అసిస్టెంట్లు మహేష్, రమేష్, సిద్దయ్య, జీపిఓలు శోభ, ముత్తమ్మ, శ్రీలత, శ్రీను, సర్పంచ్ గన్యా నాయక్, కృష్ణ శర్మ, రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి భారీగా బిఆర్ఎస్‌లో చేరికలు





**గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్.**

**కేసముద్రం, జనవరి 25 :**

అధికారం కోసం ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ విమర్శించారు. ఆదివారం కేసముద్రం మున్సిపల్ పరిధి అమీనాపురం వార్డు నుంచి కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కు రాజీనామా చేసి మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేశారని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని, తెలంగాణ ప్రగతి కేసీఆర్ నాయకత్వంతోనే సాధ్యమని, తెలంగాణకు కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని ధీమా వ్యక్తం చేస్తూ ప్రజలకు సమాధానం చెప్పుకోలేక కాంగ్రెస్ కార్యకర్తలు ఆత్మరక్షణలో పడ్డారని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్‌లో సముచిత స్థానం ఉంటుందని హామీ ఇచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన మోసపూరిత హామీల వల్ల గ్రామంలో, వార్డులో తిరగలేకపోతున్నామని, ప్రజలు మమ్మల్ని నిలదీస్తున్నారని, అభివృద్ధి అంటే కేసీఆరేనని నమ్మి తిరిగి గులాబీ జెండా నీడకు వచ్చినట్టు బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు తెలిపారు. బిఆర్ఎస్ లో చేరిన అమీనాపురం మొట్ట మొదటి గ్రామ సర్పంచ్ కుక్కముడి సాయిలు, కాంగ్రెస్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి కొనకటి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పోతుల రవి, సీనియర్ నాయకులు కుక్కముడి యాకయ్య, కుక్కముడి సురేష్, పట్ల సుధాకర్, పట్ల మహేష్, తుమ్మలపల్లి వేణు, గొల్లపూడి వెంకన్న, కుక్కముడి బాబు, సామనపల్లి ప్రవీణ్, లింగాల కుమార్, శీలం సాయి, మహిళా నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వీరు నాయక్, మాజీ అధ్యక్షులు గుంజపొడుగు కొమ్మాలు, హరీష్ నాయక్, మోడెం రవీందర్ గౌడ్, ధనసరి సింగిల్ విండో మాజీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సట్ల వెంకన్న, కొమ్ము రాహుల్, పందుల సంజీవ, తార్ సింగ్, రేణిగుంట్ల సుధాకర్, నర్సింగం వెంకటేశ్వర్లు, పాయిరాల శరత్ యాదవ్, నజ్జు, రావుల వెంకన్న, భూమాటి పురుషోత్తం, రమేష్, వంగాల అశోక్, అజ్మీరా రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కౌన్సిలర్ టికెట్ కోసం అంగోత్ సరిత బాలనాయక్ విజ్ఞప్తి

**15వ వార్డు ఎస్టీ మహిళ స్థానం నుంచి పోటీకి అవకాశం ఇవ్వాలని నేతలకు అభ్యర్థన.**

**కేసముద్రం, జనవరి 25**

కేసముద్రం మున్సిపాలిటీలో 15వ వార్డు ఎస్టీ మహిళ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరుతూ ఆంగోత్ సరిత బాలనాయక్ (బాల నాయక్) అగ్ర నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. కేసముద్రంలో ఆదివారం ఆమె మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశామని తెలిపారు. గతంలో కేసముద్రం టౌన్ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుతో తన అత్తమామలు ఆంగోత్ హాసిలి, రాములు నాయక్ పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారని గుర్తు చేశారు. ఆయన మరణానంతరం కుమారుడు ఆంగోత్ బాల చిన్న వయసు నుంచే పార్టీ కోసం కష్టపడుతూ వచ్చారని, ప్రస్తుతం ఆయన సతీమణిగా తాను ప్రజాసేవకు ముందుకొస్తున్నానని పేర్కొన్నారు. మహబూబాబాద్ డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ భూక్య ఉమ మురలీ నాయక్, శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురలీ నాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షుడు రావుల మురళి తదితర జిల్లా నేతలు తనకు అవకాశం కల్పించాలని కోరారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గ్రామాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల భద్రత, పేదల సంక్షేమం కోసం తనకు ఉన్న పరిచయాలను వినియోగిస్తానని హామీ ఇచ్చారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. గెలిస్తే చేసే



అభివృద్ధి ప్రణాళికలు: చంద్రమౌళి తోట, సంతోష్‌నగర్ కాలనీ, వ్యవసాయ మార్కెట్ రోడ్డు, గిర్నితండ, కట్టు కాలువ, సున్నం బట్టి బజార్, బీఎంపీఎస్ రోడ్డు, జమలాపురం నుంచి యుపిఎస్ స్కూల్ వరకు ఉన్న నివాస ప్రాంతాలను అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ ఎన్నిక తన పదవి కోసం కాదు. గ్రామాభివృద్ధి కోసం తనకు ఒక్క అవకాశం ఇవ్వండి" అంటూ అంగోత్ సరిత బాలనాయక్ ప్రజలను, పార్టీ నేతలను కోరుతున్నారు.

# అచ్యుతానందన్‌కు పద్మ విభూషణ్

**-నోరి దత్తాత్రేయుడుకు పద్మభూషణ్**

**-తెలుగు రాష్ట్రాలకు పదకొండు పద్మశ్రీలు**

**(పల్లె వెలుగు దినపత్రిక):**





రాజేంద్రప్రసాద్, మురళీమోహన్‌లకు దక్కిన పురస్కారం. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన పద్మ పురస్కారాలను ప్రకటించింది. కళలు, సామాజిక సేవ, ప్రజా సంబంధాలు, శాస్త్ర సాంకేతికం, విద్య, వైద్యం, క్రీడలు ఇలా వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ పురస్కారాలను ప్రకటిచారు. కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం నేత విఎస్ అచ్యుతానందన్‌కు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డును ప్రకటించింది. ప్రజాసేవలో ఆయన చేసిన విశిష్ట కృషికి గుర్తింపుగా మరణానంతరం ఈ అవార్డును ప్రకటించినట్లు కేంద్రం తెలిపింది. సినీ నటుడు ధర్మేంద్రకు కూడా మరణానంతరం పద్మవిభూషణ్ అవార్డును ప్రకటించారు. కె.టి.థామస్, (సామాజిక సేవ), ఎన్. రాజమ్ (కళలు), పి. నారాయణన్ (సాహిత్యం) కు కూడా పద్మవిభూషణ్ లభించింది. రాష్ట్రంలో జన్మించి, ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డ ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడుకు పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించింది. కృష్ణా జిల్లా మంటాడలో సామాన్య మధ్య తరగతి కుటుంబంలో దత్తాత్రేయ జన్మించిన సంగతి తెలిసిందే. కర్నూలు మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్, హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో ఎండి ఆయన చేశారు. మమ్ముట్టి (కళలు)– కేరళ, శిబూ సోరెన్ (మరణాంతరం) (ప్రజా వ్యవహారాలు)– జార్ఖండ్, ఉదరు కొటక్ (వాణిజ్యం–పరిశ్రమలు)– మహారాష్ట్ర, విజరు అమృత్ రాజ్ (క్రీడలు అమెరికా) లకు కూడా పద్మ భూషణ్ లభించింది. రాష్ట్రాలకు చెందిన 11 మందికి పద్మశ్రీ పురస్కారాలు లభించాయి. వీరిలో నలుగురు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారుకాగా, ఏడుగురు తెలంగాణ వారు ఉన్నారు. సినీ నటులు రాజేంద్ర ప్రసాద్, మురళీమోహన్‌తో, గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (కళలు) కృష్ణమూర్తి బాల సుబ్రమణ్యన్ (సైన్స్ అండ్ టెక్నాలజీ(, పాల్కొండ విజరు ఆనంద్‌రెడ్డి (వైద్యం), డాక్టర్ కుమార తంగరాజ్ (సైన్స్), మామిడి రామారెడ్డి (పాడి పరిశ్రమ.. మరణాంనతరం) వెంపట కుటుంబ శాస్త్రి (సాహిత్యం), గూడూరు వెంకట్రావు (వైద్యం) దీపికారెడ్డి (నృత్యకారిణి) గడ్డమనుగు చంద్రమౌళి (సైన్స్)లకు ఈ అవార్డులు లభించాయి. మొత్తంగా 131 పద్మ అవార్డులను కేంద్రం ప్రకటించింది.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1



# సమరశీల పోరాటాలతోనే హిందుత్వ, కార్పొరేట్ కూటమికి అడ్డుకట్ట



(పల్లె వెలుగు):-

మనదేశ గణతంత్ర స్థితిగతులను పరిశీలిం చడానికి ఈ 77వ గణతంత్ర దినోత్సవ వార్షికోత్సవం ఒక మంచి సందర్భం. గత 12 ఏళ్లుగా బిజెపి ఆర్ఎస్ఎస్ పాలనలో దేశాన్ని హిందుత్వ సిద్ధాంతాలపై పునర్నిర్మాంచే ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతోంది. దీనివల్ల రాజ్యాంగానికి మూడు ప్రధాన స్థంబాలైన ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సమాఖ్య వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రస్తుతం ప్రజాస్వామ్యానికి బదులుగా మెజారిటేరియన్ పాలన నెలకొంది. దీనికి నియంతృత్వ ధోరణి బలం చేకూరుస్తోంది. ఆ నియంతృత్వ ధోరణే పార్లమెంటును సైతం అవమానిస్తుంది, పౌరుల హక్కులను తీవ్రంగా పరిమితం చేస్తోంది. రాజ్య దమనకాండను విచ్చలవిడిగా ప్రయోగిస్తుంది. ఎన్నికల కమిషన్‌ను అధికార పార్టీకి అనుకూలంగా మార్చుకుంది. ; న్యాయవ్యవస్థ క్రమంగాపాలనా న్యాయ్యవస్థగా మారుతోంది. సెక్యులరిజం స్థానంలో హిందుత్వాన్ని నిలిపారు. రాజ్యం మరింతగా హిందూ మతానికి చెందిన చిహ్నాలతో తనను తాను వ్యక్తపరుచుకుంటోంది. అయోధ్యలో రామ మందిర నిర్మాణం, విగ్రహ ప్రతిష్టకు రాజ్యం అందించిన ప్రోత్సాహం ఇందుకు స్పష్టమైన ఉదాహరణ. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఆమోదించిన చట్టాల ద్వారా ముస్లిం, క్రైస్తవ మైనారిటీలను లక్ష్యంగా చేసుకుంటున్నారు; వారు నిరంతర వేధింపులకు గురవుతున్నారు. సమాఖ్య వ్యవస్థ స్థానంలో కేంద్రీకరణ ఏర్పడింది; అన్ని అధికారాలు యూనియన్ ప్రభుత్వ చేతుల్లో కేంద్రీకృత మౌతున్నాయి. రాజకీయ, ఆర్థిక, విద్యా, సాంస్కృతిక రంగాలన్నింటిలో రాష్ట్రాల హక్కులను అణగదొక్కుతున్నారు. మొత్తంగా చూస్తే, గణతంత్ర వ్యవస్థకు పునాదియైన సెక్యులర్, ప్రజాస్వామ్యాల స్థానంలో దేశాన్ని ఒక హిందుత్వ నియంతృత్వ రాజ్యంగా మారుస్తున్నారు. ఈ మార్పు యొక్క విస్తృతి, తీవ్రతను గుర్తించకపోతే, ఈ దాడికి ఎదురొడ్డి పోరాడే వ్యూహాన్ని స్పష్టంగా రూపొందించి అమలు చేయడం సాధ్యం కాదు. గణతంత్రంలో వస్తున్న మార్పును కేవలం బూర్జువా, ఉదారవాద దృష్టికోణంతో చూడటం సరిపోదు. దాని స్థానంలో హిందుత్వ గణతంత్రాన్ని నిర్మించాలనే ప్రయత్నానికి వెనుక ఉన్న కారణాలను వర్గ దృష్టితో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. అప్పుడే దానిని ఎదుర్కోవడానికి సమగ్ర వ్యూహాన్ని రూపొందించవచ్చు. మోడీ ప్రభుత్వానికి మూల ఆధారం హిందుత్వ, కార్పొరేట్ కూటమి బంధం. ఆర్ఎస్ఎస్ హిందుత్వ శక్తులు రాజకీయ భాగమైతే, బడా బూర్జువా వర్గం పాలక వర్గాలుగా వ్యవహరిస్తోంది. పాలక వర్గాలు హిందుత్వ సిద్ధాంతాన్ని అంగీకరించడమే ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సమాఖ్య వ్యవస్థలపై దాడి చేసే నియంతృత్వ ధోరణికి మూల శక్తిగా మారుతోంది. రాజ్యాంగాన్ని, సెక్యులర్ ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే ప్రజాస్వామ్యం, సెక్యులరిజం వంటి నినాదాలను బూర్జువా, ఉదారవాద దృష్టికోణం ముందుకు తీసుకువస్తోంది. రాజ్యాంగ విలువలు, హక్కులను కాపాడేందుకు చట్టబద్ధ న్యాయ పోరాటాలకు ఇది ప్రధాన ప్రాధాన్యం ఇస్తుంది. రాజకీయ స్థాయిలో బిజెపిని ఓడించేందుకు ఎన్నికల పోరాటా లకే పరిమితమవుతుంది. వామపక్షే+తర సెక్యులర్ ప్రతిపక్ష పార్టీలు కొద్ది మినహాయింపులు తప్ప ప్రజలను ఉద్యమాల ద్వారా చైతన్యపరచడాన్ని దాటి ముందుకు వెళ్లవు. ఈ రెండు పోరాట రంగాలు అంటే ఎన్నికలు, కోర్టులు అవసరమైనవే! కానీ వాటికి తీవ్రమైన పరిమితులు ఉన్నాయి. పూర్తిగా సరిపోవు. రాజ్యాంగ సంస్థలు, రాజ్య యంత్రాంగం బలహీన మౌతున్న, దుర్వినియోగమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతిపక్షానికి సమాన స్థాయి పోటీ లేదు. న్యాయవ్యవస్థ కూడా కార్యనిర్వాహకవర్గానికి అనుకూలంగా మారుతోంది. కొన్ని తరగతులు హిందుత్వ సిద్ధాంతాన్ని అంగీకరిస్తున్నాయి. నయా ఉదారవాద ఆర్థిక విధానాల వల్ల, అలాగే హిందుత్వ విలువలు, సిద్ధాంతాలను బలవంతంగా అమలు చేయడం ద్వారా అత్యధికంగా నష్టపోతున్న తరగతులను, సమూహాలను సమీకరించడమే ప్రస్తుత పరిస్థితుల్లో హిందుత్వ, కార్పొరేట్ పాలనపై పోరాటానికి సరైన మార్గం. బడా బూర్జువా వర్గం, వారి దోపిడీ చర్యలను లక్ష్యంగా చేసుకుని వర్గ పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలి. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కార్మికులపై పెరిగిన దోపిడీకి వ్యతిరేకంగా, ప్రజలను నిరాశ్రయులుగా మార్చి, సహజ వనరులను స్వాధీనం చేసుకోవడానికి వ్యతిరేకంగా పేదరికం, నిరుద్యోగంకు వ్యతిరేకంగా పోరాటాలను చేపట్టి విస్తరించాలి. వివిధ స్థాయిలో జరుగుతున్న ఈ తరహా పోరాటాలను నిరంతరం కొనసాగించడంతో పాటు పాలక వర్గాలపై చేసే రాజకీయ పోరాటంతో అనుసంధానించాలి. కార్మికులు, రైతులు ఏకమై చేసే పోరాటాలు మొత్తం ఉద్యమానికి సరైన దిశను చూపుతాయి. వర్గ పోరాటాలను అభివద్ధి చేస్తూనే, వాటిని హిందుత్వ సిద్ధాంతానికి వ్యతిరేక పోరాటంతో అనుసంధానించే కఠినమైన, సంక్లిష్టమైన బాధ్యతను వామపక్షం చేపట్టాలి. ఇక్కడే ప్రధాన బలహీనత ఉంది. మైనారిటీలపైనా, తమతో విభేధించే వారిపైనా ఆర్ఎస్ఎస్, హిందుత్వ శక్తులు చేసే అనేక దాడుల సందర్భాల్లో, వామపక్షాలు, ప్రజాస్వామ్య శక్తులు, వర్గ, ప్రజా సంఘాలు సమర్ధవంతమైన ప్రతిఘటనను నిర్మించలేకపోయాయి. ప్రత్యామ్నాయ ప్రజా సమీకరణను చేయలేకపోయాయి. ఎక్కువగా ప్రతీకాత్మక నిరసనలు, న్యాయ పోరాటాలకే పరిమితమవుతున్నాయి. కాబట్టి ఇదే మన ముందున్న కీలక సవాలు. లెనిన్ చెప్పినట్టుగా వర్గ పోరాటం అంటే చివరికి రాజకీయ పోరాటమే! అంటే ప్రజల మధ్య హిందుత్వ సిద్ధాంతానికి వ్యతిరేకంగా ప్రతి సందర్భంలోనూ సిద్ధాంత ప్రచారం సాగించాల్సిందే. హిందుత్వ శక్తులు ఉన్న ప్రాంతంలోనే వాటికి వ్యతిరేకంగా శక్తివంతమైన రాజకీయ సమీకరణను నిర్మించి పోరాటాలు నిర్వహించగలిగితేనే రాజ్యాంగంలో ఉన్న ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సమాఖ్య వ్యవస్థ సూత్రాలను కాపాడుకుంటూ ముందుకు తీసుకువెళ్లగలం. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మనం గ్రహించాల్సిన ప్రధాన పాఠం ఇదే.

# ప్రపంచవ్యాప్తంగా పీడిస్తోన్న పేదరికం

జనవరి 25 (పల్లె వెలుగు)



ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలతో పాటు భారత్‌నూ పట్టి పీడిస్తోన్న భూతం పేదరికం. 147కోట్ల దేశ జనాభాలో నేటికీ 28 శాతం మంది పేదరికంలోనే మగ్గుతున్నారని ఇటీవలి అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్ జిలుగు వెలుగుల గురించి మనం వినని రోజంటూ వుండదు. 'ఇండియా ఈజ్ నాట్ పూర్. ఇండియన్స్ ఆర్ పూర్' అనేవారట మాజీ రక్షణమంత్రి కృష్ణమీనన్. భారత్ పేద దేశం కాదని, భారతీయులే పేదవారని ఆయన అభిప్రాయం. పేదరికం ఎంతటి సామాజిక రుగ్మత అంటే- అది మనిషిని సహజ హక్కులను, జీవితానందాలను పరాయీకరించి, లోలోపలి నుంచి ధ్వంసం చేస్తుంటుంది. ఆ ఊబి నుంచి బయటపడే అవకాశం లేక ఆత్మహత్యే శరణ్యమన్న ధోరణిలోకి నెట్టివేస్తుంది. దేశంలో గతేడాది 1.7లక్షలకు పైగా ఆత్మహత్యలు నమోదయ్యాయి. వాటిలో 40శాతం పేదరికం, సంబంధిత కారణాలే ప్రధానమైనవి. 'పేదరికం అత్యంత హింసాత్మకమైనది, అది జీవితాలను నాశనం చేస్తుంది' అంటారు నెల్సన్ మండేలా. దీనికి తాజా ఉదాహరణే పార్వతీపురం మన్యం జిల్లాలో ఆత్మహత్యకు పాల్పడిన ఓ దళిత కుటుంబం. పేదరికం, ఆర్థిక ఇబ్బందులే దీనికి కారణం. ఓ నిరుపేద వృద్ధురాలు ఆస్పత్రిలో చనిపోతేడ చెత్త తీసుకెళ్లే రిక్షాలో మృతదేహాన్ని తరలించిన హృదయ విదారక ఘటన కూడా ఇదే జిల్లాలో గత నెల చోటు చేసుకుంది. ఆకలి, జీవన ఒత్తిళ్లు ఒక కుటుంబాన్ని ఎలా నిస్తేజంగా మార్చుతాయో, నిశ్శబ్దంగా వారి ప్రాణాలనే ఎలా మింగేస్తున్నాయోడ ఈ ఆత్మహత్యలు ధ్రువీకరిస్తున్నాయి. 'పాత ప్రపంచం మరణిస్తూడ కొత్త ప్రపంచం జనిస్తున్న ఈ సంధి కాలంలో రాక్షసులు రాజ్యమేలుతున్నారు' అని వందేళ్ల క్రితం అన్న ఆంటోనియో గ్రాంసీ మాటల ప్రాసంగికత నేటికీ వర్తిస్తుంది. దేశంలో పేదరికం గణనీయంగా తగ్గిందని ప్రపంచబ్యాంక్, మోడీ ప్రభుత్వం గొప్పగా చెబుతున్నప్పటికీ వాస్తవిత మరో విధంగా వుంది. 'ప్రస్తుత కాలం భారతీయ మహా కుబేరులకు స్వర్ణయుగంగా మారింది' అని 2026 అంతర్జాతీయ అసమానతల నివేదిక చెబుతోంది. అంతేకాదుడ బ్రిటిష్ పాలన నాటికంటే ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని కూడా ఈ నివేదిక వెల్లడించింది. దేశ సంపదలో సగానికి పైగా సంపద కేవలం 10శాతం మంది కుబేరుల దగ్గర పోగుబడిందని 'బ్లూమ్ వెంచర్స్' అనే పెట్టుబడుల సంస్థ నివేదించింది. మేడిపండు చూడు మేలిమై వుండు' అన్న చందంగా మోడీ పాలనలో రూపాయి విలువ చరిత్రలో కనివిని ఎరుగనంత పతనావస్థకు దిగజారింది. పేదలు మరింత పేదలు కావడానికి, మధ్య తరగతి వర్గం పేదరికంలోకి జారిపోవడానికి ప్రధానకారణండ వ్యవసాయ క్షీణత, నిరుద్యోగం, విద్య, వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారడం అని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ ఆకలి సూచీ-2025లో భారత్ 102వ స్థానంలో నిలవడం ఆందోళన కలిగించే విషయం. ఈ గణాంకాలు దేశంలోని పేదరికానికి అద్దం పడుతున్నాయి. కొద్దిమందిగా వున్న కార్పొరేట్లకు లక్షల కోట్ల రాయితీలిస్తున్న మోడీ ప్రభుత్వం- సంక్షేమ పథకాలను కుదించడమో లేదా రద్దు చేయడమో చేస్తున్నారు. గ్రామీణ పేదలకు పని హక్కుగా వున్న గ్రామీణ ఉపాధి పథకాన్ని రద్దు చేయడంతో మరింత ఆకలి కేకలు పెరుగుతాయి. అభివృద్ధి చెందుతున్న భారత్ వంటి దేశాల్లో ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, సామాజిక సమస్యలు పేదరికానికి కారణమౌతున్నాయి. ఇవి ఒకదానితో ఒకటి ముడిపడి వుంటాయి. గత కొన్ని దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నాడ వాటి ఫలాలు, ఫలితాలు పేదలకు చేరడంలేదు. అట్టడుగు వర్గాలు, పేదలుడ పేదరికం ఊబిలో కూరుకుపోతునే వున్నారు. సంపన్నుల ఆదాయం రెట్టింపవుతూనే వుంది. ఫోర్బ్స్ ఇండియా లెక్క ప్రకారండ దేశంలోని టాప్-25 బిలియనీర్ల సంపద సగటున దేశవ్యాప్తంగా వున్న పేదల సంపదకన్నా అనేక రెట్లు ఎక్కువ. 'సమాజం ఎంత సంపద సృష్టించిందన్నదే కాదు, ఆ సంపద అవకాశాలను ఎంత న్యాయంగా పంచిందన్నదే సమాజాన్ని అంచనా వేసే ప్రమాణం' అంటారు ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్. ఇలాంటి సంక్షోభ సమయంలోనూ 'తీవ్ర పేదరిక రహిత రాష్ట్రం'గా కేరళ నిలవడం విశేషంగా చెప్పాలి. 'కాలే కడుపుకు గరిటెడు గంజి/ జారే సిగ్గుకు మూరెడు పాతా/ ఎల్లర కందే చల్లని రోజులు/ వెలిసే విధమును వెదకండీ' అంటాడు రాయప్రోలు. దేశంలో సృష్టించబడుతోన్న సంపద పేదలకు చెందాలి. అందుకు అవసరమైన మార్గాలను వెదకాలి. దీనికి కావాల్సిందిడ కేవలం చిత్తశుద్ధి మాత్రమే. పాత ప్రపంచం మరణిస్తూ... కొత్త ప్రపంచం జనిస్తున్న ఈ సంధి కాలంలో రాక్షసులు రాజ్యమేలుతున్నారు' అని వందేళ్ల క్రితం అన్న ఆంటోనియో గ్రాంసీ మాటల ప్రాసంగికత నేటికీ వర్తిస్తుంది. దేశంలో పేదరికం గణనీయంగా తగ్గిందని ప్రపంచబ్యాంక్, మోడీ ప్రభుత్వం గొప్పగా చెబుతున్నప్పటికీ వాస్తవిత మరో విధంగా వుంది. 'ప్రస్తుత కాలం భారతీయ మహా కుబేరులకు స్వర్ణయుగంగా మారింది' అని 2026 అంతర్జాతీయ అసమానతల నివేదిక చెబుతోంది. పేదలు మరింత పేదలు కావడానికి, మధ్య తరగతి వర్గం పేదరికంలోకి జారిపోవడానికి ప్రధానకారణండ వ్యవసాయ క్షీణత, నిరుద్యోగం, విద్య, వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారడం అని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు బ్రిటిష్ పాలన నాటికంటే ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని కూడా ఈ నివేదిక వెల్లడించింది. దేశ సంపదలో సగానికి పైగా సంపద కేవలం 10శాతం మంది కుబేరుల దగ్గర పోగుబడిందని 'బ్లూమ్ వెంచర్స్' అనే పెట్టుబడుల సంస్థ నివేదించింది. మేడిపండు చూడు మేలిమై వుండు' అన్న చందంగా మోడీ పాలనలో రూపాయి విలువ చరిత్రలో కనివిని ఎరుగనంత పతనావస్థకు దిగజారింది.

# అతిరథ మహారథుల సమక్షంలో కల్లూరి శకుంతలమ్మ ప్రమాణ స్వీకారం



శిరివెళ్ల (పల్లె వెలుగు):-

జిల్లా పార్లమెంట్ స్థాయి ఉపాధ్యాక్షురాలిగా శకుంతలమ్మకు టిడిపి సముచిత స్థానం. భూమా నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి కృషి కల్లూరి శకుంతలమ్మ.సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ టిడిపి నేత మాజీ సర్పంచ్ శేష ఓబులరెడ్డి సతీమణి కల్లూరి శకుంతలమ్మ ఆదివారం నంద్యాల జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో జరిగినటువంటి ప్రమాణ స్వీకారం అతిరథ మహారధుల సమక్షంలో జరిగింది. ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియ గారు భార్గవ్ రామ్ గారు జగత్ విఖ్యాత రెడ్డి గారి సారథ్యంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలుగా తెలుగుదేశం పార్టీ తనకు పదవీ బాధ్యతలు అప్పగించిందని కల్లూరి శకుంతలమ్మ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు ప్రముఖుల హర్షద్వానాలు ఆనందోత్సవాల మధ్య శకుంతలమ్మ ప్రమాణస్వీకారం కార్యక్రమం అత్యంత వైభవంగా ఉత్సాహభరిత వాతావరనంలో కొనసాగిందన్నారు.ఈ సందర్భంగా కల్లూరి శకుంతలమ్మ మాట్లాడుతూ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారి సారథ్యంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కార్యకర్తల అభివృద్ధి సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానని కార్యకర్తల హర్షద్వానాల మధ్య ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి ఎన్ఎండి ఫరూక్ మరియు ఎంఎల్ఏ నంద్యాల జిల్లా ప్రముఖ పార్టీ నేత గౌరు చరితారెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఎన్ఎండి ఫిరోజ్ నీటి సంఘం చైర్మన్ సురా రామ, నీటి సంఘం వైస్ చైర్మన్ బూసి రెడ్డి టిడిపి ఎస్సీ నేత మెట్ల భాస్కర్, కేదం సుబ్బారావు ఇతర పార్టీ ప్రముఖులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నారాయణపురం రోడ్డు మరమ్మత్తులు పూర్తి చేయాలి



కేసముద్రం, జనవరి 25 (పల్లె వెలుగు)

నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం తిరుగుతున్న భారీ టిప్పర్లతో గుంతలు పడ్డ నారాయణపురం రోడ్డుకు పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయాలని నారాయణపురం గ్రామ సర్పంచ్ ధారావత్ యమున సుమన్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామస్థులతో కలిసి రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవేకు సంబంధించిన అధికారులు గుంతలు పడ్డ ప్రాంతాలలో కంకర, డస్ట్ పోయడం జరిగిందని, అక్కడక్కడ ఇంకా గుంతలను పూడ్చలేదని, ప్రతిరోజు వాటర్ కొట్టకపోవడంతో వాహనదారులకు తీవ్ర ఇక్కట్లు ఎదురవుతున్నాయి. అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఊకంటి సారంగరెడ్డి, చెన్నూరి అమరేందర్ రెడ్డి, మణికంఠ సూర్యనారాయణ రెడ్డి, సొంటిరెడ్డి రంగారెడ్డి, మాలోతు శ్రీను, పూలమ్మ, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పల్లి రైతుల్లో వెల్లివిరుస్తున్న ఆనందం

## -రికార్డు ధర పొందిన వెల్దండ రైతులకు సన్మానం



వెల్దండ జనవరి 25 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):

కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్లో అమ్మకానికి వచ్చిన వేరుశనగకు వ్యాపారులు ప్రభుత్వ మద్దతు ధర కంటే ఎక్కువ చెల్లించడంతో రైతుల్లో ఆనందం వెల్లి విరుస్తోంది. మార్కెట్లో వేరుశనగ ధర మరోసారి రికార్డులకెక్కింది. ఆదివారం కనీస ధర క్వింటాల్ రూ.10 వేల 950 ఉండగా.. వేలంలో రూ. 12 వేల 9 రూపాయల ధర పలికింది. మార్కెట్ యార్డు కు వేరుశనగ మొత్తం: 487 .9 క్వింటాళ్లు, 71 మంది రైతులు వచ్చినట్లు వారు తెలిపారు. పల్లికి అధిక ధర వచ్చినందున రైతులందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం.. రికార్డు ధర పొందిన వెల్దండ మండల కేంద్రానికి చెందిన రైతులను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనిలా సంజీవ్ కుమార్ యాదవ్ శాలువాలతో సన్మానించారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
సోమవారం 26-01-2026

## సంపాదకీయం

# ఆ భేటీ మాటేంటి?




గజం మిథ్య పలాయనం మిథ్య అంటారు. అధికారంలో ఉన్న వారిపై ప్రతిపక్షాలు ప్రతిపక్షంలో ఉన్న వారిపై అధికార పక్షం చేసే ఆరోపణలు ఇప్పుడు ఇలాగే ఉంటున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆరోపణలు చేయడం, అధికారంలోకి రాగానే ఎదురుదాడి చేయడం రాజకీయ పక్షాలకు అలవాటుగా మారింది. తెలంగాణ రాజకీయాలలో ఇప్పుడు ఇది స్పష్టంగా కనిపిస్తోంది. అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షంలోకి రాగానే ప్రభుత్వం తీసుకునే చర్యలను కక్ష సాధింపు చర్యలుగా పేర్కొంటూ రక్షణ పొందడం అలవాటుగా చేసుకున్నారు. పనిలో పనిగా దృష్టి మళ్లింపు రాజకీయాలను జోడిస్తారు. విచారణలు సాగుతూ ఉంటాయి. విషయం మాత్రం తేలదు. ఆరోపణలు ఆరోపణలుగానే మిగిలిపోతాయి. ఆధారాలు లభించిన సందర్భాలలో కూడా చర్యలు ఉండవు. తెలంగాణలో నైనీ కోల్ బ్లాక్ టెండర్ల వ్యవహారంతోపాటు కేసీఆర్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అంతకు ముందు ఫార్ములా ఈ కారు రేసు వ్యవహారం, కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం కొంత కాలం హడావుడి సృష్టించాయి. ఫార్ములాఈ కారు రేసు వ్యవహారంపై అవినీతి నిరోధక శాఖ దర్యాప్తు ఏమైందో తెలియదు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని కేంద్రాన్ని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసి చేతులు దులుపుకొంది. సీబీఐ దర్యాప్తుపై కేంద్రం మౌనంగా ఉంటోంది. అంటే, వ్యవస్థలు తమకు తాముగా పనిచేయవని స్పష్టమవుతోంది. ఈ రెండు అంశాలలో అధికార దుర్వినియోగం జరిగిందన్నది వాస్తవం. అలాగే కేసీఆర్ జమానాలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నది కూడా వాస్తవం. అయినా దేనిపైనా చర్యలు ఉండవు. విషయ తీవ్రత ఎంతగా ఉన్నప్పటికీ ఇదంతా రాజకీయ కక్ష సాధింపులో భాగమంటూ అందుకు బాధ్యులైన రాజకీయ పార్టీలు ఆరోపణలను తేలికగా తీసి పారేస్తున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వాలు కూడా ఆయా అంశాలను రాజకీయ క్రీడలో భాగంగానే పరిగణిస్తున్నాయి. ఒకప్పుడు ప్రభుత్వంలో జరిగిన అవకతవకలు, అక్రమాలను మీడియా లేదా ప్రతిపక్షాలు వెలుగులోకి తెచ్చినప్పుడు వెంటనే చర్యలు ఉండేవి. అందుకు బాధ్యులైన మంత్రులు రాజీనామా చేసేవారు. ఆ తర్వాత కొంత కాలానికి విచారణ పేరిట కాలయాపన చేయడం జరిగేది. దివంగత రాజశేఖరరెడ్డి అధికారంలోకి వచ్చాక మొదటిసారిగా ఎదురుదాడి మొదలైంది. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రభుత్వంలో అవినీతిని ఎత్తి చూపిన మీడియాపై ఎదురుదాడి చేయడంతో పాటు కులం అంటగట్టడం మొదలెట్టారు. దురుద్దేశాలు ఆపాదించేవారు. ఈ క్రమంలో మీడియా కన్నును మీడియాకు చెందిన వారితోనే పొడిపించేవారు. దీంతో అసలు విషయం పక్కదారి పట్టేది. రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఈ సంస్కృతి ఇప్పుడు తెలుగునాట నలుదిశలా వ్యాపించింది. తప్పు చేసిన వాళ్లు ఏ మాత్రం బెరుకు లేకుండా ఎదురుదాడికి దిగుతున్నారు. తమను కాపాడుకునేందుకు కులాలను రంగంలోకి తెస్తున్నారు. నైనీ కోల్ బ్లాక్ వ్యవహారాన్ని గత వారం నేను వెలుగులోకి తెచ్చిన తర్వాత ఇటువంటి క్రీడకు మళ్లీ తెరలేపారు. విషయ తీవ్రతను తక్కువ చేసి చూపేందుకు ఇదేదో రెండు మీడియా సంస్థల మధ్య యుద్ధంగా చిత్రీకరించే ప్రయత్నాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేయగా, ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాత్రం ఎదురుదాడికి దిగారు. నాకు దురుద్దేశాలు ఆపాదించే ప్రయత్నం చేశారు. వేరెవరి ప్రయోజనాల కోసమో ఆ కథనం రాశానని ప్రచారం చేస్తున్నారు. మహిళా అధికారుల వ్యక్తిత్వ హననం చేస్తూ ఎన్టీవీలో కథనం ప్రసారం అయ్యేవరకు ఈ టెండర్ల విషయం కూడా నాకు తెలియదు. ఆ తర్వాతే వివరాలు తెలిశాయి. 'పెట్టుబడులు, కట్టుకథలు, విషపు రాతలు' అని భట్టి విక్రమార్క నన్ను నిందించే ప్రయత్నం చేశారు. ఇప్పుడు మళ్లీ చెబుతున్నాను నైనీ కోల్ బ్లాక్‌ను పొందేందుకు భట్టి విక్రమార్క, ఎన్టీవీ యజమాని నరేంద్ర చౌదరి ప్రయత్నించడం నిజం కాదా? మీరు సింగరేణి ఉన్నతాధికారులను పిలిపించి చర్చించడం నిజం కాదా? ఈ నేపథ్యంలో నేను రాసిన కథనం వల్ల చెలరేగిన మంటలు చల్లారకపోవడంతో టెలిఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని అధికార పార్టీ మళ్లీ తెరమీదకు తెచ్చింది. ఫలితంగా అసలు విషయం పక్కదారి పట్టింది. రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలు తెరమీదకు వచ్చాయి. ఈ క్రమంలో పరిశోధనాత్మక జర్నలిజం శీల పరీక్షను ఎదుర్కోవలసి వస్తోంది. తీసుకొనేవారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాజశేఖరరెడ్డి ప్రారంభించిన ఈ విధానం ఇప్పుడు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆదర్శంగా మారింది. కాకపోతే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పర్సెంటేజీ అమల్లో ఉంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం చేపట్టే పనులకు మాత్రమే పోటీతత్వంతో కూడిన టెండర్లు దాఖలవుతున్నాయి. రాజశేఖరరెడ్డి అమలు చేసిన విధానాన్ని రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా ఆయా ముఖ్యమంత్రులు ఆదర్శంగా తీసుకొని అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వంలో అవినీతి వ్యవస్థీకృతమైంది. టెండర్ల గూడుపుఠాణీ ప్రభుత్వ పెద్దలకు హక్కుగా మారింది. ఎప్పుడైనా సదరు గూడుపుఠాణీకి సంబంధించిన వార్తలు మీడియాలో వస్తే రాజశేఖరరెడ్డి బాటలో ఎదురుదాడి చేస్తున్నారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో ఇదే జరిగింది.

# భారత గణతంత్రంపై కుతంత్రం !

**జనవరి 25 (పల్లె వెలుగు)**



భారత రాజ్యాంగం దేశాన్ని సార్వభౌమిక ప్రజాస్వామిక లౌకిక సామ్యవాద గణతంత్ర రాజ్యంగా ప్రకటించి ఇప్పటికి 75 ఏళ్లు దాటిపోయాయి. రాజ్యాంగాన్ని మనకు మనం సమర్పించుకున్నది 1950 జనవరి 26. మోనార్కీ అంటే రాచరికం. రిపబ్లిక్ అంటే గణతంత్రం. మోనో అంటే ఏకైక రాజు ఆయన కుటుంబం పాలన. రీ పబ్లిక్ అంటే ప్రజలకు సంబంధించిన అంశం. కనుక నిర్వచనంలోనే తేడా స్పష్టమవుతుంది. ఏ విధమైన వ్య త్యాసాలు పాటించకుండా ప్రజలందరూ కలసి నిర్ణయాలు తీసుకోవడం. దాని కోసం ప్రాతినిధ్య ఎన్నికల వ్యవస్థలు రాజ్యాంగ పరిధిలో పనిచేయడం, ఒక వేళ పాలకులు కాక మరెవరైనా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే న్యాయవ్యవస్థ ద్వారా చక్కదిద్దడం.ఇదో క్రమం. 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమలులోకి తీసుకురావడం స్పష్టమైన అవగాహనతో జరిగింది. 1930 జనవరి 26న పూర్ణస్వరాజ్ దినోత్సవం జరపాలని కాంగ్రెస్ జాతీయోద్యమకాలంలో ఇచ్చిన పిలుపును గుర్తు చేసుకోవడానికి ఈ తేదీని తీసుకున్నారు. కానీ కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్ పిలుపునివ్వడానికి రంగం సిద్ధం చేసింది కమ్యూనిస్టుపార్టీ ఆవిర్భావం. 1920లో తాష్కెంట్‌లో భారత కమ్యూనిస్టుపార్టీకి అంకురార్పణ జరిగిన నాటి నుంచి సంపూర్ణ స్వరాజ్యం కోరుతూ వచ్చారు. 1921 అహ్మదాబాద్ కాంగ్రెస్ మహాసభలో వారే పూర్తి స్వాతంత్రం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు, మళ్లీ 1927లో మద్రాసు కాంగ్రెస్ మహాసభలో జవహర్‌లాల్ నెహ్రూ పైన చెప్పినట్టు పూర్ణస్వరాజ్ కోసం 1930 జనవరి 26న పతాకావిష్కరణలు చేయాలని తీర్మానం ప్రవేశపెట్టినపుడు బలపర్చిన ప్రతినిధి జోగ్లేకర్ కమ్యూనిస్టు నాయకుడే. 1947లో దేశానికి స్వాతంత్రం కూడా ఆ తేదీనే ప్రకటించవచ్చునని మొదట భావించారు. అయితే ఘోరమైన మతకలహాల కల్లోలం కారణంగా దాన్ని ముందుకు జరిపి ఆగష్టు 15నే ప్రకటించారు. 1948 జనవరి 26న ఈ విషయాలు సభల్లో చెప్పారు కూడా. 1948 జనవరి 30 న గాంధీజీని మతశక్తులు హత్య చేయడంతో ఆ భయాలు నిజమైనాయి. స్వాతంత్ర సాధన సమయం నుంచే దాన్ని దెబ్బతీసే శక్తులూ పొంచి వున్నాయన్నమాట.**రాజ్యాంగ రూపకల్పన** లిఖిత రూపంలో ప్రపంచంలో మరేదేశానికి లేనంత పెద్దది భారత రాజ్యాంగం. దానికోసం జరిగిన లోతైన చర్చలలో 36 లక్షల పదాలు వున్నాయని రికార్డులు చెబుతున్నాయి.3675 సవరణలను లేదా ప్రతిపాదనలలో 2473 వివరంగా చర్చించి నిర్ధారణలకు వచ్చారు. 395 అధికరణలు, 8 షెడ్యూళ్లలో వీటిని పొందుపర్చారు. ఆరోగ్యం అంత బాగాలేనప్పటికీ భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ దానికి తుదిరూపమివ్వడానికి అంకితమైనారని రాజ్యాంగ పరిషత్ చైర్మన్ తొలి రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్ అభినందించారు. దాదాపు 300 మంది రాజ్యాంగ పరిషత్ సభ్యులు ఇంచుమించు మూడేళ్ల పాటు శ్రమించి తర్కించి దాన్ని జాతికి అందించారు. స్వాతంత్ర సమరయోధులు సమిష్టిగా చర్చించి భావి భారతానికి వేసిన పునాది చిత్రం రాజ్యాంగం. అయితే ఆ పోరాటంతో ఏ విధమైన సంబంధం లేని ఆరెస్సెస్ రాజ్యాంగంపైనా మొదటే దాడి చేసింది. రాజ్యాంగ నిర్మాతలు అమెరికా, బ్రిటన్, కెనడా, స్విట్జర్లాండ్ వంటి దేశాల రాజ్యాంగాలను కూలంకషంగా అధ్యయనం చేశారు. తొలి సామ్యవాద రాజ్యం సోవియట్ యూనియన్ కూడా వారి దృష్టిలో వుంది. వాటన్నిటినీ పరిశీలించి దేశ పరిస్థితులకు తగినట్టు బహుళత్వం వైవిధ్యం పౌరహక్కులతో ఆర్థిక సామాజిక సమానతాభావనతో రాజ్యాంగాన్ని రూపొందించడం ఆరెస్సెస్‌కు మింగుడు పడలేదు. రాచరికాలు వర్ణాశ్రమ ధర్మాలతో సనాతన భారతాన్ని రుద్దడమే వారి సిద్ధాంతం. రాజ్యాంగంలో భారతీయతే లేదని దాన్ని ఆమోదించిన రోజునే ఆరెస్సెస్ అధికార పత్రిక 'ఆర్గనైజర్' లో రాశారు. ఆగష్టు 15 స్వాతంత్ర దినోత్సవం, జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవం రెండే జాతీయ పర్వదినాలుగా జరుగుతూ వచ్చాయి. అయితే ప్రధాని మోడీ అధికారంలోకి రాగానే నవంబరు 26న రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్తు ఆమోదించిన రోజు అంటూ కొత్తగా రాజ్యాంగ దినోత్సవం మొదలుపెట్టారు. 2015లో అధికారికంగా తీసుకున్న ఈ నిర్ణయం జనవరి 26 రిపబ్లిక్ డే ప్రాధాన్యత తగ్గించేందుకే. రాజ్యాంగం 368వ అధికరణం పరిస్థితులకు తగినట్టు దాన్ని మార్చుకునే అధికారం ఇస్తున్నదని, రాజ్యాంగం మౌలిక స్వభావం సిద్ధాంతం కూడా తర్వాత కాలంలో సుప్రీంకోర్టు ఇచ్చిందే తప్ప అందులో లేదని బిజెపి కీలక నేతలే పేర్కొన్నారు. గతంలో వాజ్‌పేయి ప్రభుత్వం, ఇటీవల మోడీ ప్రభుత్వం కూడా పార్లమెంటుతో నిమిత్తం లేకుండా రాజ్యాంగాన్ని తిరగతోడేందుకు కమిషన్లు నియమించి సిఫార్సులు విడుదల చేశారు. సవరణలు ఏం చేసినా అవి మరింత పటిష్టపరిచేవిగా వుండాలి గాని దెబ్బతీసేవిగా కాదు. ఏది ఎలాగైనా మార్చేయొచ్చనట్టయితే ఇక దేశాలకు రాజ్యాంగాల అవసరమే వుండదు. ఒక విధాన చట్రం ఆ పరిధిలోనే వ్యవహరించాలన్నది కీలకం. 368 అధికరణం ప్రకారం వయోజన ఓటింగుతో ఏర్పడే పార్లమెంటులో బలం వుంది గనక ఏది ఎలాగైనా తలకిందులు చేస్తామంటే చెల్లుబాటు కాదు, కాకూడదు. పార్లమెంటు అత్యున్నత చట్టసభ కావచ్చుగాని దానికి అధికారం సంక్రమించేది మాత్రం రాజ్యాంగం నుంచే. దానికి వ్యాఖ్యానం చెప్పవలసిన సుప్రీం కోర్టుకైనా రాజ్యాంగమే శిరోధార్యం. దేశ భద్రత, దేశ గౌరవం కాపాడుకుంటూ అభివృద్ధి చెందడానికే రాజ్యాంగాలు రూపొందించుకుంటాం, దేశమంటే మనుషులోరు అన్నట్టు దేశపౌరుల హక్కులు స్వేచ్ఛలూ సర్వతోముఖాభివృద్ధి అందులో కీలకం. ఈ రెంటికీ ఇప్పుడు ముప్పు వాటిల్లడం చూస్తున్నాం. **సార్వభౌమమేనా?** అమెరికాకు మరోసారి ట్రంప్ అధ్యక్షుడైన తర్వాత మోడీ సర్కారును భారతదేశాన్ని ఇష్టానుసారం మాట్లాడటం పరిపాటిగా మారింది. తానే యుద్ధాలు ఆపాననీ, మోడీ తనను సంతోషపెట్టాలని ఏదేదో మాట్లాడారు. వందల శాతం టారిఫ్‌లు విధించారు. రష్యా దగ్గర మనం చమురు కొనరాదని హుకుంలు జారీ చేశారు. తనకు నచ్చిన కమిటీలలో మనం చేరతామని ఏకపక్షంగా ప్రకటించారు. ఇంత జరుగుతున్నా కేంద్రం ఖచ్చితంగా విమర్శించడం జరగలేదు. మన మిత్ర దేశమైన వెనిజులా అధ్యక్షుడిని అపహరించుకుపోతే ఖండించలేదు. బ్రిక్స్ కూటమికి నాయకత్వ స్థానంలో వున్న భారతదేశం దాని సైనిక విన్యాసాలలో పాల్గొనకపోవడానికి అమెరికా ఒత్తిడే కారణం, గతంలో నిక్సన్‌తో ఇందిరాగాంధీ, కార్టర్‌తో మొరార్జీ దేశాయి వ్యవహరించిన తీరుకు పూర్తి భిన్నమైన ఈ ప్రవర్తన శాంతి కాముక దేశంగా మన గౌరవానికి భద్రతకూ కూడా హానికరంగా తయారైంది. ప్రజాస్వామిక అన్న పదానికి నిజమైన అర్థం ప్రజలు తమను తాము పాలించుకోవడం. కాని అంతర్జాతీయ కార్పొరేట్లు , ఐఎంఎఫ్ ప్రపంచ బ్యాంకు వలయంలో చిక్కిన దేశం తనవైన ఆర్థిక నిర్ణయాలు కూడా తీసుకోలేని దురవస్థలో పడిపోయింది. వాటిని దేశంలో విచ్చలవిడిగా అమలు చేయడం వల్ల ధన ప్రభావం పెరిగి కుబేరులే చట్టసభలలో నిండిపోవడం అనధికార సూత్రంగా మారింది. బిజెపికి 2014తో పోలిస్తే ఈ ఏడాది అయిదు రెట్లు అధికంగా కార్పొరేట్ విరాళాలు అందాయంటే వారి మాటే శాసనంగా సాగుతుందని తెలియడం లేదా? ఈ ప్రభావంతో ధనాఢ్యులే ప్రజా ప్రతినిధులు కావడం, లేదంటే డబ్బుబలంతో కొనుగోలు చేయడం ప్రజల తీర్పులను తారుమారు చేసింది. ఆర్థిక అంతరాలు అపారంగా పెరిగి ఒక్క శాతం సంపన్నుల చేతుల్లో 40 శాతం సంపదలు కేంద్రీకృతం అవుతుంటే దిగువనున్న యాభైశాతం మంది అంటే సగం మంది కేవలం 15శాతం ఆదాయంతో సరిపెట్టుకుంటున్నారు. రాజ్యాంగం చెప్పిన ఆర్థిక సమత వంటి సూత్రాలు అటకెక్కాయి. **హిందూత్వ జపం చట్టబద్ధమా?** సామాజిక న్యాయం కూడా మన రాజ్యాంగ మూల సూత్రాల్లో ఒకటి. కానీ హిందూత్వ శక్తులు అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ ధర్మాలను మనుధర్మం ఆక్రమించింది. దళిత బలహీన వర్గాలు, మహిళలపై పీడన అణచివేత విపరీతమైనాయి. ఇక హిందూత్వ మతతత్వ రాజకీయాలతో ముస్లిం క్రైస్తవ తదితర మతాలకు చెందిన జనబాహుళ్యాన్ని రెండో శ్రేణి పౌరులుగా చూసే పోకడలు ఘర్షణలు దాడులు మామూలైనాయి. ఇన్నేళ్ల స్వాతంత్రం ఇంత పెద్ద రాజ్యాంగం తర్వాత కూడా ఏం తినాలో ఏం వస్త్రాలు ధరించాలో సంఘ పరివార్ మూకలు శాసిస్తుంటే ఉద్రిక్తతలు నిత్యకృతమైపోయాయి. లౌకిక రాజ్యాంగాన్ని తోసిరాజని ఈ దేశం హిందువులదేనన్న హూంకరింపులు మామూలైనాయి. ఇంకా చెప్పాలంటే ఈ దేశాన్ని హిందూ దేశం అని ప్రకటించడానికి రాజ్యాంగాన్ని సవరించాల్సిన అవసరమే లేదని ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్ స్వయంగా ప్రకటించారు. ఆయనతో కలసి రామమందిరంపై ధ్వజం ఆవిష్కరించిన మోడీ గత కొన్ని వందల ఏళ్లలో దేశం సాధించిన అతి పెద్ద విజయం. అయోధ్య రామమందిరమేనని ప్రవచించారు. కొంతమంది న్యాయమూర్తులు కూడా కోర్టు బెంచీల్లోనూ బయట కూడా హిందూత్వకు విధేయత అనుకూలత ప్రకటించుకుంటున్నారు. అలాగాక ధైర్యంగా మాట్లాడిన ఒక ప్రధాన న్యాయమూర్తిపై(ఆయన బౌద్ధుడు) సుప్రీం కోర్టు ప్రాంగణంలోనే చెప్పు విసరడం సంచలనమైంది. **ఓటు హక్కుకే చేటు** ఈ క్రమంలో తాజా అంశం. ఓటు హక్కుపై దాడి, ఆ ఓటుతో వచ్చిన ప్రజా ప్రతినిధుల నిర్ణయ కేంద్రాలైఎన చట్టసభలపై దాడి. సార్వత్రిక వయోజన ఓటుహక్కు భారత దేశానికి గర్వకారణం. కానీ కేంద్రం ఎన్నికల సంఘం ద్వారా రాజ్యాంగంలో ఎక్కడా లేని సర్ అనే ప్రక్రియ తీసుకొచ్చి తమకు రావనుకున్న చోట్ల కోట్ల ఓట్లను తొలగించడానికి కారణమవుతున్నది, ఓటర్లు ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం గాక ప్రభుత్వమే ఓటర్లను ఎన్నుకుంటానంటూ చెలరేగిపోవడం ప్రజాస్వామ్యానికి పెనుసవాలు. వీటిపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు కొన్ని వ్యాఖ్యలు చేసినా పూర్తిగా ఆపేసే దిశలో ఆదేశాలేమీ రాలేదు. అసలు సుప్రీంకోర్టు ద్వారానే పెద్ద రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయించి కేశవానంద భారతి కేసులో చెప్పిన రాజ్యాంగ మౌలిక స్వభావం తీర్పును తిరగదోడాలని చూస్తున్నారనే కథలు వున్నాయి. సుప్రీం కోర్టుకు కూడా పగ్గాలు వేయాలన్నట్టు కొందరు మాట్లాడుతున్నారు. జాతీయ చిహ్నం కాని సెంగాల్‌ను తెచ్చిపెట్టారు. అసలు పార్లమెంటులో కీలకాంశాలు చర్చించకుండా వందేమాతరంపై మతపరమైన చర్చ రగిలించారు. నోట్ల రద్దు, 370, సర్ వంటి అతి కీలకాంశాలపై చర్చకు నిరాకరించి నచ్చిన బిల్లులను ఏకపక్షంగా ఆమోదింపచేసుకుంటున్నారు. ఇదే మరో రూపంలో ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల్లోనూ జరుగుతున్నది. ప్రతిపక్ష పాలిత రాష్ట్ర ప్రభుత్వాలను విశ్వాసంలోకి తీసుకోకుండా గవర్నర్ల ద్వారా ముప్పు తిప్పలు పెడుతున్నారు. నిధుల కోతతో ఆ ప్రజల కడుపు కొడుతున్నారు. రాజ్యాంగం చెప్పిన సమాఖ్య స్ఫూర్తి మంటగలుపుతూ మతతత్వం, కార్పొరేట్ ఆధిపత్యం రుద్దుతున్నారు. సమగ్ర చర్చ లేని ఆదరాబాదరా తీర్మానాలు నిర్ణయాలతో లౌకిక ప్రజాస్వామ్యాన్ని, సమాఖ్యతత్వం సమానతా భావనలను కాలరాస్తున్నారు. వీటన్నిటివల్ల గణతంత్ర వ్యవస్థ అర్థమే కోల్పోతుంటే అసలు దానికి మూలమైన రాజ్యాంగ చట్రాన్నే లక్ష్యంగా చేసుకుని చెలరేగిపోవడం రోజూ చూస్తున్నాం, ఇన్ని సవాళ్ల మధ్య ఈ రిపబ్లిక్ దినోత్సవం మనకు మరింత కర్తవ్య నిర్దేశకమవుతున్నది.

# ప్రతి ప్రతిఘటనలోనూ ఐద్వా జెండా

**జనవరి 25 (పల్లె వెలుగు)**



హైదరాబాద్‌లో స్ఫూర్తిదాయకంగా ప్రారంభమైన అఖిల భారత మహాసభ. హక్కుల కోసం నినదిస్తూ మహిళల భారీ ర్యాలీ. ఆర్ఎస్ఎస్, బిజెపిలను తరిమికొట్టాలని బహిరంగ సభలో వక్తల పిలుపు. స్వేచ్ఛ, సమానత్వం, సాధికారిత కోసం వేలాది మంది మహిళలు హైదరాబాద్‌లో కదం తొక్కారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభ ఆదివారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీ స్ఫూర్తిదాయకంగా సాగింది. సమస్యల పరిష్కారం కోసం మహిళలు చేసిన నినాదాలతో భాగ్యనగరం మారుమ్రోగింది. ఈసందర్భంగా జరిగిన భారీ బహిరంగ సభలో మాట్లాడిన వక్తలు మహిళల కష్టాలకు కారణమైన ఆర్ఎస్ఎస్, బిజెపిలను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ఆర్‌టిసి కళాభవన్‌లో జాతీయ మహాసభ ప్రారంభమైంది. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి తరలివచ్చిన 850 మంది ప్రతినిధులు ప్రజలు చేసే 'ప్రతి ప్రతిఘటనలోనూ ఐద్వా జెండా'ను సమున్నతంగా నిలుపుతామని ప్రతిన చేశారు.